సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సెప్టెంబర్ సోమవారం 5 - ఆదివారం 11, 2016 సంపుటి : 1 సంచిక 50 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00






నాడు పాత్రికేయులు.. నేడు మంత్రి

వివరాలు 2లో...



మా మంచి టీచరు 'మార్తా'

వివరాలు 3లో...



ఎవరెవరు ఏ గింజలను, ఎంత తినాలి?

వివరాలు 4లో...



హజ్ యాత్రలో.. వెల్లివిరిసిన మానవత్వం

వివరాలు 8లో...

# మేనేజ్ చేయడంలో బాబు తర్వాతే

- రెడ్‌హ్యాండ్‌గా పట్టుబడినా అరెస్టుకాని వ్యక్తి ఈయనొక్కరేనేమో..!
- ఓటుకు కోట్లు కేసులో ఏసీబీ కోర్టు విచారణకు ఆదేశిస్తే సుజనాచౌదరి వెళ్లి కేంద్ర పెద్దలను కలుస్తారు
- గవర్నర్‌కు, ప్రత్యేక హోదాకు ఏం సంబంధం?



వైఎస్‌జగన్ మోహన్ రెడ్డి

**రాజధాని ప్రతినిధి - కడప :** ముఖ్యంమత్రి చంద్రబాబుకు ఏమైనా చిత్తశుద్ధి ఉందంటే అది ఓటుకు కోట్లు కేసులోనే అని ప్రతిపక్ష నేత వైఎస్‌జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఒక ముఖ్యమంత్రి రెడ్‌హ్యాండ్‌గా ఆడియో, వీడియో టేపుల్లో పట్టుబడి అరెస్టు కాకపోవడం బహుశా దేశ చరిత్రలోనే కాదు, ప్రపంచ చరిత్రలో ఈయనొక్కరేనే మోనని విమర్శించారు. ఇంతలా మేనేజ్ చేయగల సమర్థుడు చంద్రబాబుని స్పష్టం చేశారు. వైఎస్సార్ జిల్లా వేంపల్లె మండలం ఇడుపులపాయలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఏడో వర్థంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. అక్కడే వ్యవసాయ క్షేత్రంలో ఉన్న రెయిన్‌గన్లను మీడియాకు చూపించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి ఆడియో, వీడియోటేపుల్లో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిగా అరెస్టు కాకపోవడం.. ఆ కేసుపట్ల ఆయనకున్న 'చిత్తశుద్ధి' వల్లే అదిసాధ్యమైంది. ఏసీబీ కోర్టు బాబుపై విచారణకు ఆదేశిస్తే కేంద్రమంత్రిగా ఉన్న టీడీపీ నేత సుజనాచౌదరి కేంత్రమంత్రులు అరుణ్‌జైట్లీ, రాజ్‌నాథ్‌సింగ్ తదితర మంత్రులు, బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షాను కలుస్తారు. గవర్నర్‌ను కలిసి ప్రత్యేకహోదా కోసమని చెబుతారు. ప్రత్యేక హోదాకు గవర్నర్‌కు ఏమి సంబంధం? ప్రజల్ని మోసగించడం, అబద్ధాలు చెప్పడం పొరపాటుగా మారింది. ఇప్పుడు ఎంత సంపాదించాం. రేపొద్దున ఎంత సంపాదించాలి. కేసుల్లోంచి ఎలా బయటపడాలి. ఇలాంటి ఆలోచనలతోనే చంద్రబాబు ఉన్నారు..' అంటూ జగన్ దుయ్యబట్టారు.

ఒక ప్రాంతంలో ఇల్లు కట్టుకున్నారు, అప్పటికి పక్కారోడ్లు ఆ ప్రాంతంలో లేవు... తర్వాత నగరపాలక సంస్థ రోడ్లను వేసింది. దీంతో రోడ్డు ఎత్తు పెరిగి వర్షానికి ఇంట్లోకి నీరు ప్రవహించి, గృహ యజమానులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి వారికి సేవలందించడానికి చెన్నైకి చెందిన జేజే కన్‌స్ట్రక్షన్స్ ముందుకొచ్చింది. ఇంటి పునాదుల ఎత్తును యజమాని అవసరాల మేరకు పెంచుతోంది...

# ఇకపై ఇల్లు ఎత్తు పెంచటం సాధ్యమే !

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :**

విజయవాడ నగరంలో పోస్టల్ కాలనీలోని కొందూరు నాగేశ్వరరావుకి చెందిన జీ ప్లస్ 1 భవనాన్ని పునాదుల నుంచి పైకి లేపి ఎత్తు పెంచడం విజయవాడ వాసులను ఆశ్చర్యానికి లోను చేసింది. చెన్నైకి చెందిన జే.జే. సంస్థ 33 మంది నిపుణుల బృందంతో 250 భవన జాకీలతో భవనాన్ని గ్రౌండు నుండి విడదీసి ఎత్తును పెంచడం చూపరులను ఆకట్టుకుంటోంది. కొత్తగా వేసిన రోడ్లతో ఇల్లు లోతట్టుగా మారిందని వర్షాకాలంలో ఇంటి వాకిట్లోకి నీరు వస్తోందని అందువల్ల ఇంటి ఎత్తు పెంచుతున్నామని యజమాని రావు తెలిపారు. దీని వల్ల వర్షపునీరు డ్రైనేజిలోకి రాకుండా ఉంటుందని తెలిపారు. భవనాన్ని 4 అడుగుల ఎత్తుపెంచుతున్నామని, గ్రౌండ్ ఫ్లోర్‌లో చదరపు అడుగుకు రూ.500, పై ఫ్లోరుకు రూ. 215 వ్యయం అవుతుందని జే.జే. సంస్థ ప్రతినిధి జి.బాబు తెలిపారు. గుంటూరు నగరంలో కూడా ఇలాగే కొన్ని భవనాల ఎత్తులు పెంచామని తెలిపారు. చెన్నై నగరంలో నెలకు 10 భవనాలు ఎత్తుతున్నామని , ఈ సర్వీసులను ఇతర నగరాలకు కూడా విస్తరిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.



నిర్మాణాలు చెక్కు చెదరకుండా జాకీలతో పునాధుల ఎత్తు పెంచుతున్న జెజె సంస్థ కార్మికుడు



# విహారయాత్రలో సీఎం

- ఎక్కడకు వెళ్లిందీ తెలియకుండా గోప్యత
- కజికిస్తాన్‌లోని అస్తానా నగరానికి వెళ్లినట్టు ప్రచారం

**రాజధాని ప్రతినిధి - అమరావతి:**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులతో కలసి విహారయాత్రకు వెళ్లారు. నాలుగు రోజులుగా రాష్ట్రంలోని వర్షాభావ ప్రాంతాల్లో పర్యటించిన చంద్రబాబు మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్నారు. అక్కడి నుంచి కుటుంబసభ్యులతో ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీ నుంచి కజకిస్తాన్‌లోని అస్తానా పర్యటనకు వెళ్లారని ప్రచారం జరుగుతోంది. అయితే ఇదే సమయంలో తాను పుణే వెళుతున్నానని కొందరికి చెప్పినట్టు సమాచారం. మరికొందరు మాత్రం గోవా పర్యటనకు వెళ్లారని అంటున్నారు. చంద్రబాబు పర్యటన విషయాన్ని ఈ మధ్యకాలంలో రహస్యంగా ఉంచుతున్నారు. సీఎం ఈ నెల ఐదో తేదీ రాత్రికి విజయవాడ చేరుకుంటారు. 6న మంత్రివర్గ భేటీలో పాల్గొన్నారు.

**పంటలు కాపాడిన వారికి సత్కారం : సీఎం**

పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు సహకరించిన అధికారులు, సిబ్బంది.స్వచ్ఛంద సంస్థల సభ్యుల్ని త్వరలోనే అభినందించిన సత్కరించునున్నట్లు సీఎం చంద్రబాబు అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో చెప్పారు. ముగిసిన రక్షకతడన మిషన్‌వన్ కింద 3,27,008 ఎకరాల్లో పంటల్ని కాపాడామన్నారు. పంట రక్షక తడులపై ఏపీ ప్రభుత్వం వస్తున్నాయన్నారు. మనం అనుసరించిన రెయిన్‌గన్ టెక్నాలజీ విధానం ఇతర రాష్ట్రాలకు ఆదర్శమన్నారు.

## ప్రత్యేక హోదా ప్రకటించి
# ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోండి

**మోదుగు భాను సుందరకుమార్, రాజధానివార్తల ప్రతినిధి, తేలప్రోలు :** అంతరాష్ట్ర మండలి భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధాని దృష్టికి తెచ్చిన అంశాలు ఆయన మాటల్లోనే... యూపీఏ ప్రభుత్వం దుర్మార్గంగా ఏకపక్షంగా రాష్ట్రాన్ని విభజించి, నవ్యాంధ్రను బలవంతంగా కష్టాల ఊబిలోకి నెట్టేసింది. ఏకపక్షంగా చేసిన రాష్ట్ర విభజనపట్ల ఆంధ్రప్రదేశ్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. అశాస్త్రీయంగా చేసిన ఈ విభజన మూలంగా రెండు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల విభజన జటిలంగా మారింది అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రధాని నరేంద్రమోడి అధ్యక్షతన జూలై 16న న్యూఢిల్లీలో జరిగిన అంతరాష్ట్ర మండల సమావేశంలో నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రసంగించారు. వేలాదికోట్ల ఆర్థికలోటుతో అష్టకష్టాలు పడుతున్నప్పటికీ రాష్ట్ర విస్తృతస్థాయి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

పురిటి నుంచే పుట్టెడు కష్టాలతో బాధపడుతున్న నవ్యాంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి కోసం తక్షణమే ప్రత్యేక హెూదా ప్రకటించి, తమకు అండగా ఉండాలని ప్రధాని నరేంద్రమోదీకి చంద్రబాబు విన్నవించారు. పూంఛీ కమీషన్ సిఫార్సులు కొన్నింటిని స్వాగతిస్తూనే మరికొన్నింటిని



వ్యతిరేకించారు. ఈ భేటీలో ప్రధాన కార్యదర్శి ఎస్‌పి టక్కర్ కూడ పాల్గొన్నారు. దాదాపు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులూ పాల్గొన్న ఈ అంతరాష్ట్ర మండలి భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధాని దృష్టికి తెచ్చిన అంశాలు ఆయన మాటల్లోనే....

- రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను సామరస్యంగా, న్యాయబద్ధంగా పరిష్కరించే అధికారాన్ని అంతరాష్ట్ర మండలికి ఇవ్వాలన్న సిఫార్సులను స్వాగతిస్తున్నాం. సమస్యలను ఈ వేదికకు నివేదించే సందర్భంలో తప్పనిసరిగా ఆయా రాష్ట్రాల అనుమతి తీసుకోవాలి. మండలి తీసుకునే విధాన నిర్ణయానికి రాష్ట్రాలన్నీ తప్పనిసరిగా కట్టుబడి ఉండాలి.
- సమాఖ్య విధానానికి సంబంధించి సర్కారియా, పూంఛీ కమీషన్‌లు రెండూ ఇచ్చిన అనేక విలువైన సిఫార్సులను విస్మరించడమే కాకుండా, భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుపకుండానే విభజన ప్రక్రియ చేపట్టారు. రెండు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలను కాపాడటంతోపాటు ఆస్తులు, అప్పుల విభజన సున్నితంగా జరగాలన్న సూత్రాన్ని విస్మరించారు.
- విభజన నాటికి నవ్యాంధ్రలో 58శాతం జనాభా ఉంది. ఇంత ఎక్కువ జనాభా ఉన్న కొత్త రాష్ట్రానికి 46శాతం ఆదాయాన్ని పంచారు. ఆస్తులను

➤ మిగతా 2లో..

జాబ్ వర్క్ చేయబడును
తెలుగు డి.టి.పి, ఫ్లెక్సీ, యాడ్స్ చేయబడును
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9440662699,9010273370
అడ్రస్ : రాజధాని వార్తలు, రాయపూడి, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా -522 237.




కోల్‌కతాలోని వెస్ట్‌బంగాల్ సర్కిల్ మదర్‌థెరిసాపై ఇండియా పోస్ట్ గురువారం విడుదల చేసిన పోస్టల్ కవర్, నాణెం

## ఆర్‌బీఐ గవర్నర్‌గా ఉర్జిత్ పటేల్



**న్యూఢిల్లీ:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) తదుపరి గవర్నర్‌గా ఉర్జిత్ పటేల్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఉన్నారు. ప్రస్తుతం గవర్నర్ రఘురాం రాజన్ మూడు సంవత్సరాల పదవీకాలం సెప్టెంబర్ మూడో తేదీన ముగియనుంది. అదేరోజు ఉర్జిత్ పటేల్ బాధ్యతలు స్వీకరిస్తారు.



2014లో10 లక్షలతో ఏర్పాటు చేసిన రన్నింగ్ ట్రాక్ పూర్తిగా పాడవ్వడంతో బురదలో కూరుకుపోయిన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం. నగరంలోని వేర్వేరు కార్యక్రమాలకు దీనిని వినియోగించడంతో నగరంలోని పిల్లలకు ఆడుకుంటానికి ఆటస్థలం లేకుండా పోయింది.

## టీచర్స్ డే సందర్భంగా
# రిటైర్డ్ టీచర్ మార్తా జయరావుకు సత్కారం



**రాజధాని ప్రతినిధి, రాయపూడి :** ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్‌కు చెందిన సెయింట్ పీటర్స్ చర్చిలో విశ్రాంత ఉపాధ్యాయురాలు గంజి మార్తా జయరావును శుక్రవారం సాయంత్రం సత్కరించారు. సెప్టెంబరు 4న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమె వద్ద ఓనమాలు దిద్దిన పూర్వపు విద్యార్థినీలు అలపర్తి. స్వరూపరాణి సోదరీమణులు మార్తా జయరావును దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించారు.ఆమె భర్త,రాయపూడి యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి పరమపదించిన, గంజి జయరావు ఎం.ఏ., బి.ఇ.డి. 27 వ వర్ధంతిని పురస్కరించుకొని జ్ఞాపకార్థ కూడిక నిర్వహించి, బైబిల్ క్విజ్, క్రైస్తవ కీర్తనలు, తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. శాంతి జయలలిత పి.జి.టి., సాల్మన్‌రాజు ప్రిన్సిపాల్ డి.ఇ.డి. కాలేజి, గంజి శాంతారావు ఫైర్ సర్వీస్, పాస్టరు రెవ. బి.సుధాకర్ ,సంఘ పెద్దలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# రాజధాని వార్తలు

కలం

## అధికార మాయ

గోడమీద పిల్లుల జంపింగ్‌లు రాష్ట్రానికి కొత్తకాదు.... 2014లో ఎన్నికల జరిగిన రెండోరోజే నంధ్యాల నుంచి ఎన్నికైన నంధ్యాల పైఫ్స్ అధినేతి ఎస్పీవై.వి రెడ్డి అధికార పార్టీలోకి దూకేస్తూ మా నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నామని సెలవిచ్చారు. నిజానికి అధికార పార్టీపై నిఘా పెట్టి వారి ప్రతి అక్రమాన్ని ఎండగట్టి, వచ్చే ఎన్నికల్లో గెలుపుకోసం ప్రతిపక్ష పార్టీ అహరహం కృషి చేయాలి, కాని 2014 ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా విపక్ష సభ్యుల ఆలోచనాసరళి పూర్తిగా మారిపోయింది. 5 ఏళ్లపాటు పదవి లేకుండా, ఆదాయం లేకుండా అధికార పక్షాన్ని ప్రశ్నిస్తూ ఉండాలా? అబ్బో అనుకొని అధికారం చేజిక్కించుకోలేని వారంతా..... దుమకడం మొదలుపెట్టారు. ప్రస్తుతం విజయవాడ మాజీ మంత్రి, ఎమ్మెల్యే దేవినేని నెహ్రూ చేసింది కూడా అదే... పేరుకి భారత ప్రజాస్వామ్యదేశమైన వారసత్వ రాజకీయాలు ఉంటాయి. 1970 నుంచి కుటుంబ సభ్యులు వేర్వేరు పార్టీల్లో ఉంటారు. అప్పుడు ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా స్వప్రయోజనాలను కాపాడుకునే వీలుంటుంది. రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధరరాజ్ తల్లి విజయరాజ్ సింధియా బీజేపీలో కొనసాగగా కుమారుడు మాధవరావు సింధియా కాంగ్రెస్‌లో పదవులను చేపట్టారు. తదనంతరం మాధవరావు సింధియా కుమారుడు జ్యోతిరాధిత్య సిందియా కాంగ్రెస్‌లో కొనసాగగా,తల్లి వారసత్వాన్ని వసుంధరరాజ్ కొనసాగిస్తున్నారు. ఇదే పద్ధతిని దేవినేని నెహ్రూ కూడా అనుసరించారు. దేవినేని రమణ (కజిన్) తెలుగుదేశంలో కొనసాగగా, ఎన్టీరామారావు మరణానంతరం నెహ్రూ (రాజశేఖర్) కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ట్రైన్ ప్రమాదంలో దేవినేని రమణమరణించడంతో ఆయన వారసత్వాన్ని దేవినేని ఉమామహేశ్వరరావు అదే పార్టీలో కొనసాగించారు. రాష్ట్ర విభజనాంతరం మారిన కీలక పరిణామాల నేపథ్యంలో దేవినేని నెహ్రూ సొంత తమ్ముడు బాజీ ప్రసాద్ కుమారుడు తెలుగుదేశం యువనాయకుడిగా పార్టీలో చేరారు. గత రెండేళ్ల నుంచి ఇదే కొనసాగుతున్న ఇటీవల బాజీప్రసాద్ మరణంతో రాజకీయ సమీకరణ బ్యాలెన్స్ తప్పడం ఇన్నోటెల్ హోటల్ ఇన్నర్ రింగ్‌రోడ్ పరిధిలోకి రావడంతో దాన్ని తప్పించేందుకు రింగ్ రోడ్డు మ్యాప్‌ను మార్చి దేవాలయాలు, మస్‌జీద్ కూడా కూలగొట్టడం జరిగింది. అయినా ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణం సరిగా లేదు. దీంతో ప్రభుత్వం ఇన్నోటెల్ హోటల్‌ను తొలగించాలని ఆలోచిస్తోంది. ఈ పరిణామాల్లో హోటల్ కూల్చివేతకు రూ. 2..50కోట్లు రాజధాని ప్రాంతంలో రెండున్న ఎకరాలుకు ఒప్పదం జరిగిందని సమాచారం వీటిని సరిగ్గా రాబట్టుకోవడం కోసం పార్టీ మారుతున్నరని భోగట్టా..అంతేగాని అమరావతిలో రాజధాని నిర్మాణం కోసం కాదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి..ఇంకా ఎన్నికలకు రెండేళ్ల సమయం ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు తక్కువ. కాస్తో కూస్తో అసెంబ్లీ స్థానాలు పొందే అవకాశాలే ఉన్నాయి. అందువల్ల నెహ్రూ, కుమారుడు అవినాష్ సైకిల్ ఎక్కడం సబబుగానే ఉంది.

## అమరావతి రూపశిల్పి ఎవరో..!

- ఆధునిక నగరాలను పరిశీలిస్తున్న బృందం
- అస్తానా నిర్మాణ శిల్పికే అప్పగిస్తారా..!
- ప్రధాన ఆర్కిటెక్ట్ ఎంపిక పై ఆసక్తికర చర్చ

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** యావత్ ప్రపంచ దృష్టిని అమరావతి వైపు ఆకర్షించే స్థాయిలో రాజధాని నిర్మాణం చేయాలని భావిస్తున్న ముఖ్యమంత్రి ఆ నిర్మాణ ఆకృతిని సృష్టించే ప్రక్కన రూపశిల్పిని కనిపెట్టడంలో ఇంకా విజయం సాధించలేదు. రాజమౌళి జానపద చిత్రం బహుబలిలోని మహిష్మతి రాజ్య రాజధాని మాదిరి కాకుండా ఆధునిక ప్రపంచాన్ని ఔరా అనిపించే స్థాయిలో రాజధాని ఉంటుందనే నమ్మకం చాలా మందికి లేదు. ఒక వేళ ఆ విధంగా నిర్మించాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుందో అర్థంకాని పరిస్థితి. రెండున్నరేళ్లు గడిచి పోయినా ఇంత వరకు రాజధాని రూపం ఇలా ఉండాలని నిర్ధారించి మెప్పించే ఆర్కిటెక్టునే నియమించలేక పోవడం పట్ల ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రధాన ఆర్కిటెక్ట్ కోసం సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో అన్వేషణ సాగుతోంది. సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ నేతృత్వంలో నిపుణుల బృందం ప్రపంచంలోని టోక్యో, సింగపూర్, పుత్రజయ, కజకిస్తాన్‌లోని అస్తానా నగరాలను పరిశీలించనుంది. ఇదిలా ఉంటే ఎన్ని పరిశీలించినప్పటికీ మలేషియా కంపెనీ డిజైన్ చేసిన కజకిస్తాన్ రాజధాని అస్తానా డిజైన్‌నే ఖాయం చేస్తారని, ఆ డిజైన్ చేసిన కంపెనికే అమరావతి డిజైన్ చేసేందుకు అవకాశం ఇస్తారనే చర్చ జరుగుతోంది. మలేషియా కంపెనీకి, ప్రభుత్వానికి దీనిపై ముందే ఒప్పందం ఉందనే విమర్శ ఉంది. విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంపిక బిడ్ ద్వారా జరుగుతుందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అది లాంచనం మాత్రమే. ప్రభుత్వం ఎవరికి ఇవ్వాలో వారికే ఆ బిడ్ వచ్చే విధంగా పథక రచన సిద్ధంచేశారనే ఆరోపణలున్నాయి.నవ్యాంధ్ర రాజధాని నిర్మాణ రూప శిల్పిగా తమకు అవకాశం ఇవ్వాలని మొదటగా జపాన్‌కు చెందిన మాకీ అండ్ అసోసియేట్స్ అనే సంస్థ తాము సిద్ధంచేసిన డిజైన్‌ను ప్రభుత్వానికి అందజేసిన విషయం తెలిసిందే. అయితే ఆ సంస్థతో పాటుగా భారత దేశానికి చెందిన ప్రఖ్యాతి గాంచిన వాస్తు శిల్పి బి.వి దోషికి చెందిన కంపెనీ, అదే విధంగా బ్రిటన్‌కు చెందిన మరో కంపెనీ రిచర్డ్ రోజర్ అనే కంపెనీలు తాము సిద్ధంచేసిన డిజైన్‌లను రాజధాని నిర్మాణ ప్రాధికార సంస్థ పరిధిలోని జ్యూరీ సభ్యులకు చూపించగా వాటిలో జపాన్‌కు చెందిన మాకీ కంపెనీకి చెందిన డిజైన్ బావున్నట్లు తేల్చినట్లు తెలిసింది. అయితే వాటిలోనూ అసెంబ్లీ, శాసన మండలి భవన సముదాయాల డిజైన్‌లపై పలు విమర్శలు రావడంతో ప్రభుత్వం రాజధాని రూపశిల్పి ఎంపికను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ సంస్థల నుంచి బిడ్ ద్వారా ఎంపిక చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు చెబుతోంది. ఇది పూర్తిగా పార దర్శకతతో జరుగుతుందని అధికార వర్గాలు చెబుతుండగా, ఇందులో భారీ కుంభకోణం దాగి ఉందని కొందరు విమర్శిస్తున్నారు. ప్రధాన రూప శిల్పిగా సింగపూర్‌కు చెందిన కంపెనీకి అవకాశం ఇచ్చేందుకు ఈ డొంక తిరుగుడు పన్నాగాలన్నీ పన్నుతున్నారని ప్రతి పక్ష పార్టీ విమర్శస్తోంది. కజకిస్తాన్ దేశపు రాజధాని అస్తానా నగర నిర్మాణ డిజైన్ మలేషియాకు చెందిన కంపెనీ చేసింది. ఆ డిజైన్‌లో కీలక పాత్ర ఫోషించిన ఆదేశపు ఆర్కిటెక్టర్ ఆర్‌డి హారిస్, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసినట్లు, ఆయన తయారు చేసిన డిజైన్‌ను కూడా సీఎంకు చూపించినట్లు వార్తలొచ్చాయి.




# నాడు పాత్రికేయులు.. నేడు మంత్రి



| గౌ॥ గంటా శ్రీనివాసరావు | |
|---|---|
| మెజారిటీ | : 37,225 |
| నియోజకవర్గం | : భీమిలి |
| జిల్లా | : విశాఖపట్నం |
| పుట్టినతేది | : 1960 డిసెంబరు 1 |
| జన్మస్థలం | : కామేపల్లి, ప్రకాశం జిల్లా నల్లచెరువు మండలం. |
| విద్యార్హత | : బి.కాం. బి.యల్. |
| తల్లి దండ్రులు | : నారాయణమ్మ, చినరోశయ్య |
| భార్య | : శారద |
| సంతానం | : కొడుకు, కూతురు |

చాలా మంది నాయకుల్లో కొన్ని విధానాలు స్పష్టంగా కనిపిస్తాయి.ఏ పార్టీలో రాజకీయ అరంగేట్రం చేశారో, చివరి దాకా అదే పార్టీని అంటి పెట్టుకునివున్న నాయకులను చాలా మందిని మనం చూస్తున్నాం. అలాగే ఒకే నియోజకవర్గాన్ని అంటి పెట్టుకొని రాజకీయాలను పాలించే వారినీ చూస్తున్నాం. శాసనసభకు లేదా పార్లమెంటుకు ఏదో ఒకదానికి మాత్రమే పరిమితమయ్యే వారిని ఎక్కువగా చూస్తున్నాము. భీమిలి నుంచి టి.డి.పి. తరపున విజయం సాధించి, మంత్రి వర్గంలో స్థానం పదిలం చేసుకొన్నవ్యక్తి గంటా శ్రీనివాసరావు. పైనుదహరించిన వేవీ శ్రీనివాసరావుకు వర్తించవు. వారి రాజకీయ జీవితంలో అనేక ఆసక్తి కరమైన విషయాలు మనకు కనిపిస్తాయి. అలాంటి విలక్షణత కలిగిన నాయకులు మనకు అరుదుగా కనిపిస్తారు.

బి.కాం. పూర్తి చేసి, బి.యల్.పట్టా అందుకొన్నారు.ఆ రెంటి ఆధారంగా ఏదైనా ఉద్యోగం సంపాయించుకోవచ్చు. కాని, ఆయనకు ఇష్టం లేదు. సొంత కాళ్ళపై నిలబడాలనుకొన్నారు.స్వయం శక్తితో ముందుకు సాగాలనుకొన్నారు.అనువుగా ఉంటుందనుకొన్న ప్రతి దానిలోనూ ప్రవేశించారు.ఆయన డిగ్రీ పూర్తి చేసేనాటికి జర్నలిజానికి మంచి గుర్తింపు, గౌరవం ఉన్నాయి. ఒక తెలుగుదినపత్రిక విలేకరిగా జీవితాన్ని ప్రారంభించారు. జర్నలిజంకు అపారమైన అవగాహన ఉండాలి. నిశితంగా ఆలోచించి, సత్వర నిర్ణయాలు తీసుకోగల మేధాశక్తి వుండాలి. అవి రెండూ శ్రీనివాసరావులో పుష్కలంగా ఉన్నాయి. నిజాలను నిర్భయంగా బయట పెట్టగల సాహసం ఉండాలి. ముక్కు సూటిగా మాట్లాడటం ఆయన నైజం. చేపట్టిన వృత్తిలో నైపుణ్యం ప్రదర్శించినా, బాగా రాస్తున్నాడని ప్రశంసలు లభించినా, ఎదురయ్యే ఆటంకాలను, అవరోధాలను సవాళ్ళను అధిగమించటం చాలా చాలా కష్టం " గొప్ప విలేకరులు లేకుండా గొప్ప వార్తా పత్రికలు అసాధ్యం" అంటారు న్యూస్ ఎడిటింగ్ అనే పుస్తక రచయిత 'బ్రూస్ హెచ్.వెస్లీ'. 'పత్రికకు తెలివైన ఎడిటర్ కంటే తెలివైన విలేకరి ఎంతో ఉపయోగకరమని పత్రికారంగంలో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ' మెల్విల్ ఇ.స్టోర్ ' అభిప్రాయపడ్డారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, తెలుగులో ప్రఖ్యాత జర్నలిస్టు శ్రీ తుర్లపాటి కుటుంబరావు." పత్రికకు కళ్ళయినా, చెవులయినా విలేకరే" అని సగర్వంగా చెపుతున్నారు. తెలుగు విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతి జ్ఞాన్‌పీఠ్ అవార్డు గ్రహీత సి.నా.రె. " విలేకరి వృత్తి కత్తి మీద సాములాంటిది." అంటూ, వార్త ప్రచురిస్తే ఓ మెచ్చుకోలు, ఓ చిరునవ్వు తునకా విసిరివేస్తారు.ప్రకటించకపోతే పచ్చిబూతులు, విచ్చుకత్తులు ఝళిపిస్తారు."99 వార్తలు అనుకూలంగా రాసిన విలేకరి ఒక్క వార్త వ్యతిరేకంగా రాస్తే సహించలేని తత్వం మనవాళ్ళలో కూడా గూడుకట్టుకొని ఉంది" అంటారు. ముక్కు సూటిగా నడిచే శ్రీనివాసరావు ఆ వృత్తిలో ఎక్కువ కాలం నిలబడలేకపోయారు. పలు వ్యాపకాలు చేపట్టారు.

పత్రికా రంగం అందించిన అనుభవంతో పాటు పబ్లిక్ రిలేషన్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత అడ్వర్ టైజింగ్, ఎగ్జిక్యూటివ్‌గా విధులు నిర్వహించారు.అటు తర్వాత సివిల్ కాంట్రాక్టుల వైపు దృష్టి సారించారు. నిర్మాణ పనులు చేపట్టారు.ఆ రంగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. విశాఖపోర్టులో ప్రత్యూష అసోసియేట్స్ పేరుతో షిప్పింగ్ ఏజెన్సీ నెలకొల్పారు. అవకాశాలను బట్టి, అవసరమనుకొన్న రంగాలలో ప్రవేశించారు.ఆక్వా, వేర్ హౌసింగ్, కెమికల్స్, ఫెర్టిలేజర్స్ సంస్థలు స్థాపించారు. ప్రత్యూష ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నెలకొల్పి సేవా కార్యక్రమాలను విస్తృత పరచారు. ఆయన పట్టిందల్లా బంగారమైంది.

1999లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. అదృష్ట జాతకులకు అవకాశాలకు తలుపు తడతాయంటారు. శ్రీనివాసరావు విషయంలో అదే జరిగింది. అనకాపల్లి నుంచి పార్లమెంటుకు పోటీ చేసే అపూర్వ అవకాశం ఆయనకు అంది వచ్చింది. తొలి ప్రయత్నంలో విజయం వరించింది. పార్లమెంటు సభ్యులయ్యారు. ప్రజల సమస్యలపై మంచి అవగాహన ఉన్న శ్రీనివాసరావు వాటి పరిష్కారం కోసం పార్లమెంటులో తన గళం వినిపించారు.

2004 నాటికి తన బాట మార్చుకొన్నారు."ఇంట గెలిచి రచ్చ గెలవమనే" సామెత ఆధారంగా ఈసారి అసెంబ్లీకే పరిమితమవ్వాలనుకొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ఆయన అభిప్రాయంకు సమ్మతి తెలిపి చోడవరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయమని భుజం తట్టింది. ఏడు నియోజకవర్గాలను కూడాగట్టుకొని ఓట్లు సంపాయించి, విజయం సాధించిన శ్రీనివాసరావు చోడవరం అసెంబ్లీ ఓటర్లను ఆకట్టుకొనేందుకు పెద్ద శ్రమ పడాల్సిన అవసరం లేకుండా పోయింది. స్థానికుడైన కాంగ్రెస్ అభ్యర్థి బలిరెడ్డి సత్యారావుపై దాదాపు 10 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. బలిరెడ్డి సత్యారావు అంతకు ముందు రెండు సార్లు అదే నియోజక వర్గం నుంచి విజయం సాధించారు.కోట్ల విజయభాస్కర రెడ్డి మంత్రి వర్గంలో మంత్రిగా కొనసాగిన నాయకుడు. 2014లో పోలైన ఓట్లలో 50 శాతంకు మించి శ్రీనివాసరావుకు లభించాయి.

2009 నాటికి రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. కులసమీకరణాల దృష్ట్యా ప్రజారాజ్యం పార్టీలో చేరడం అనివార్యమైంది. ఈసారి అనకాపల్లి అసెంబ్లీ స్థానం నుంచి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా గంటా పోటీ చేశారు. విజయం సాధించారు. పి.ఆర్.పి.కాంగ్రెస్‌లో విలీనం అనివార్యమైంది. కాంగ్రెస్ సభ్యుడుగా కొనసాగారు.2012లో కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి వర్గంలో మౌలిక సౌకర్యాల కల్పన, పెట్టుబడులు, ఓడరేవుల నిర్వహణ శాఖల మంత్రిగా కొనసాగారు. రాష్ట్ర విభజనకు కాంగ్రెస్ పార్టీ సుముఖత వ్యక్తం చేయటంతో మనస్థాపానికి గురైన గంటా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అటు తర్వాత మాతృ సంస్థ తెలుగు దేశంలో చేరారు. ఈ సారి భీమిలి నుంచి పోటీ చేయమని అధిష్టానం ఆదేశించటంతో శిరసావహించి పోటీ చేశారు. భారీ మెజారిటీతో గెలుపొంది మంత్రి వర్గంలో స్థానం పదిలంగా ఉంచుకున్నారు. నియోజకవర్గాలు మారినా, పార్టీలుమారినా గంటా విజయం మాత్రం తు.చ తప్పకుండా కొనసాగుతూనే ఉంది. ఇంకో విషయం కూడా ఉంది. ఆయన పార్లమెంటుకు , అసెంబ్లీకి పోటీ చేసిన స్థానాలు విశాఖపట్నం జిల్లాలోనివి. ఆయన జన్మించింది ప్రకాశం జిల్లాలో.వలస అభ్యర్థి అనే సంకోచం లేకుండా, ఆయా నియోజకవర్గాల ఓటర్లు గెలిపించడం వెనక, ప్రజా సమస్యల పట్ల ఆయనకున్న అవగాహన, వాటిని పరిష్కరిస్తాడని నమ్మకాలు ముఖ్య కారణాలుగా చెప్పవచ్చు.

**- దాసరి ఆళ్వారస్వామి, 93938 18199**

**(నవ్యాంధ్ర మంత్రులు సభాపతులు, పుస్తకం నుంచి)**

### అనకాపల్లి నియోజకవర్గం

తెలుగుదేశం పార్టీకి మంచి పట్టు వున్న నియోజకవర్గాల్లో అనకాపల్లి ఒకటి. 1983లో తెలుగుదేశం ఆవిర్భవించాక 2004లో మినహాయించితే ప్రతిసారి విజయాన్నే మూట కట్టుకుంది. ఈ నియోజకవర్గానికి 14 సార్లు ఎన్నికలు జరిగితే, ఒకే ఒక్కసారి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందటం, ఆ పార్టీ ఆ నియోజకవర్గంలో ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.సి.పి.ఐ.పార్టీ కూడా నాలుగుసార్లు విజయం సాధించటం గమనార్హం.2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించిన కొణతాల రామకృష్ణ రెండుసార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఒకసారి ఆయనకు లభించిన మెజారిటీ ఎన్నికల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆ రికార్డును ఎవ్వరూ చెరిపేయలేకపోయారు.కేవలం 9 ఓట్ల మెజారిటీతో రామకృష్ణ గెలుపొందడం ఇప్పటి వరకు ఏ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లోను నమోదు కాలేదు. నాల్గుసార్లు వరుస విజయాలు సాధించిన దాడి వీరభద్రరావు రెండుసార్లు మంత్రిగా కొనసాగారు.1994 నుంచి 95 వరకు రామారావు గారి 5వ మంత్రి వర్గంలో సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రిగా కొనసాగారు. దాడి వీరభద్రరావు 1985లో 17,742, ఓట్ల ఆధిక్యతతో, 1994లో 19 వేలకు మించిన ఆధిక్యతతో గెలుపొందగా, 2014 పీలా గోవిందు టి.డి.పి. అభ్యర్థిగా 22,341 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించటం విశేషం. ఒకసారి అనకాపల్లి నుంచి పార్లమెంటు, అసెంబ్లీకి పోటీ చేసి విజయం సాధించిన. గంటా 2014లో భీమిలి నుంచి 37 వేలకు మించి ఆధిక్యతతో విజయం సాధించి, తన పట్టు నిరూపించుకున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోండి

➤ మొదటి పేజీ తరువాయి

ప్రాంతాలవారీగా, అప్పులను జనాభా ప్రాతిపదికన ఇచ్చారు.

- విభజన చట్టంలో నిర్దేశించిన అంశాలతో పాటు నవ్యాంధ్రకు ప్రత్యేక హోదా, జాతీయ ప్రాజెక్టు పోలవరం నిర్మాణం, రాజధాని నిర్మాణానికి ప్రత్యేక ఆర్థిక సహాయం, విశాఖపట్టణానికి రైల్వే జోన్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి, వేగవంతమైన పారిశ్రామికీకరణ కోసం ప్రోత్సాహకాలు సమకూర్చాలి. రెవిన్యూలోటు భర్తీకోసం ఆనాటి ప్రధాని రాజ్యసభలో ఇచ్చిన హామీలను త్వరితగతిలో అమలుచేయాలి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో పనిచేయాల్సిన సంస్థలు, లౌకికతత్వాన్ని కాపాడటంతోపాటు, రాజ్యాంగం నిర్దేశించినట్లుగా ప్రజలకు సామాజిక, ఆర్థిక న్యాయాన్ని అందించే విధంగా వ్యవహరించాలి.
- నవ్యాంధ్రప్రదేశ్ విభజన సమయంలో నాటి యూపీయే ప్రభుత్వం అనుసరించిన విధానం గురించి ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంది. ఆనాటి యూపీఏ అనుసరించిన విభజన విధానం అశాస్త్రీయంగా సాగడమే కాకుండా నవ్యాంధ్రకు అనేక సమస్యలు తెచ్చిపెట్టింది.
- నదీపరీవాహక ప్రాంతంలో చిట్టచివర ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ సాగునీటిపరంగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. ఇంతవరకు కృష్ణా, గోదావరి నదీ యాజమాన్యమండళ్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తికాలేదు.
- విభజన చట్టంలోని నిబంధనలు రాజ్యసభలో నాటి ప్రధాని ఇచ్చిన హామీలు సంగతి అన్నీ రాజకీయపక్షాలకు తెలిసిందే. గనుక వాటిని అమలుచేయడానికి పార్టీలన్నీ సహకరించాలి.
- రాష్ట్రాల ఆర్థికమంత్రుల సాధికార కమిటీ పనితీరును చూసిన తర్వాత అదే తరహాలో మిగతా రంగాల్లో కూడ సాధికార కమిటీలు వేయాలన్న ఆలోచన సహేతుకం కాదు.
- కేంద్ర ప్రభుత్వమే సొంతంగా రాష్ట్రాలకు పారామిలటరీ దళాలు తరలించండం సరైనది కాదు.
- రాష్ట్ర విభజన నేపథ్యంలో అన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాలు తెలంగాణకు తరలిపోయినందువల్ల ఏపీలో కొత్తగా ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తగిన సహకారం అందించాలి.
- ఆన్‌లైన్‌లో జరిగే నేరాల నియంత్రణకు ఒక స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉన్నది.
- రాష్ట్ర పోలీసు బలగాల ఆధునికీకరణ అంతర్గత భద్రతకు అనువైన మౌలికవసతుల కల్పనకు కేంద్రమే పూర్తి ఆర్థిక సహకారం అందించాలన్న పూంఛీ కమీషన్ సిఫారసులను స్వాగతిస్తున్నాం.
- కొత్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో గ్రేహౌండ్ శిక్షణకు కేంద్ర, ఏపీ పోలీస్ అకాడమీ వంటి సంస్థలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందుకు కేంద్రం తగిన ఆర్థిక సహకారం అందించాల్సి ఉంది.

## వచ్చే ఏడాది 68 ఉపగ్రహాలు ప్రయోగించనున్న ఇస్రో

**న్యూఢిల్లీ :** వచ్చే సంవత్సరం ఒకేసారి 68 ఉపగ్రహాలను ప్రయోగించాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తలపెట్టింది. ఈ సంవత్సరం జూన్‌లో ఒకేసారి 20 ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించి ఇస్రో చరిత్ర సృష్టించింది. ఈసారి అంతకు మూడు రెట్లు ఎక్కువగా చిన్న,చిన్న ఉపగ్రహాలను ప్రయోగించేందుకు ఇస్రో ఏర్పాట్లు చేస్తోంది. ఈ ప్రయోగానికి సంబధించిన తుదినిర్ణయం ఇంకా తీసుకేలేదని ఇస్రో వాణిజ్య విభాగం యాంటిక్స్ సీఎండీ రాకేష్ శశిభూషణ్ విలేకరులను తెలిపారు. అన్ని పరిస్థితులు అనుకూలించి ఏర్పాట్లు సజావుగా జరిగితే, విదేశాలకు చెందిన నానో ఉపగ్రహాలను ఆరు నుంచి ఏడు నెలలలోపు ప్రయోగించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం జూన్‌లో శ్రీహరికోట అంతరిక్ష ఉపగ్రహ కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ-సీ 34 ఉపగ్రహ వాహక నౌక ద్వారా కార్టోశాట్ - 2 ఉపగ్రహంతో సహా 20 ఉపగ్రహాలను ప్రయోగించి ఇస్రో తన సత్తా చాటుకుంది. 2008లో ఇస్రో పది ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించింది. అంతరిక్ష ఉపగ్రహాల ప్రయోగం విస్తృతమైన మార్కెట్‌గా అవతరిస్తోంది. ఈ నేపథ్యంలో ఇస్రో ప్రయోగాలు దేశానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది.

## రోమ్‌కు సుష్మాస్వరాజ్



**న్యూఢిల్లీ :** మదర్‌థెరీసాకు సెయింట్‌హుడ్ ప్రదానం చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ మరో 12 మంది ప్రతినిధులతో కలిసి రోమ్‌కు పయనమయ్యారు. పోప్ ఫ్రాన్సిస్ మదర్ థెరీసాకు సెయింట్‌హుడ్ ప్రదానం చేస్తారు. మూడ్రోజుల పర్యటనలో భాగంగా రోమ్ విదేశాంగా మంత్రి పాలో జెంటిలోనీతో సుష్మ భేటి అవుతారు. ద్వైపాక్షిక అంశాలపై చర్చిస్తారు. 2012లో కేరళలో ఇద్దరు భారతీయ మత్స్యకారులను ఇటలీ మెరైన్ సిబ్బంది హతమార్చిన కేసులో ఐరాస ట్రిబ్యునల్ తీర్పు వెలువడిన తర్వాత ఇరు దేశాల మధ్య జరగబోయే ఉన్నత స్థాయి తొలి సమావేశమిది. 'మదర్ థెరిసాకు సెయింట్‌హుడ్ ప్రధానోత్సవంలో పాల్గొనేందుకు రోమ్‌కు వేళుతున్నా' అని సుష్మ ట్వీట్ చేశారు. కేంద్రప్రభుత్వ ప్రతినిధులతో పాటు సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీల సారధ్యంలో ఢిల్లీ, పశ్చిమబెంగాల్ ప్రతినిధుల బృందం కూడా రోమ్‌కు పయనమైంది. సుష్మతో పాటు వెళ్లిన వారిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి హర్సిమ్రత్ కౌర్ బాదల్, లోక్‌సభ ఎంపీలు ప్రొఫెసర్ కేవీ థామస్, జోస్ కె మణి, ఆంటో ఆంథని, కొన్రాడ్ కె సంగ్మా, గోవా ఉపముఖ్యమంత్రి ఫ్రాంసిస్ డిసౌజా ఉన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసఫ్, ప్రముఖ న్యాయవాది హరీష్ సాల్వే, కేజే అల్ఫన్స్ కూడా ఆహ్వానితుల్లో ఉన్నారు.

## రాజన్న సేవలు మరువలేనివి..

**రాజధాని ప్రతినిధి - ఫిరంగిపురం :** రాష్ట్రానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్.ఆర్. రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని వైఎస్సార్.సి.పీ. తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ కొనియాడారు.వైఎస్ఆర్ 7 వ వర్ధంతి కార్యక్రమం ఫిరంగిపురం మండలంలో బేతపూడి,నుదురుపాడు,మేరికపూడి,పొనుగుపాడు,తదితర గ్రామాల్లో జరిగింది.ఫిరంగిపురంలోని వైఎస్సార్.సి.పీ. కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కొమ్మారెడ్డి, చిన్నారెడ్డి అధ్యక్షతన పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హబీబుల్లా నేతృత్వంలో వైఎస్సార్ చిత్రపటానికి కత్తెర సురేష్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమంలో జడ్.పి.టీ.సీ నన్నం సునీత, నాయకులు, తిప్పారెడ్డి, రామకృష్ణారెడ్డి,గేరా కోటేశ్వరరావు, కె.వసంతరావు, మున్నంగి సుధాకరరెడ్డి, ఎస్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫిరంగిపురంలో పౌష్టికాహారవారోత్సవం...

**రాజధాని ప్రతినిధి - ఫిరంగిపురం :** మండల కేంద్రమైన ఫిరంగిపురంలోని సెయింట్‌పాల్స్ ఉన్నత పాఠశాలలోని ఆడిటోరియంలో ఐ.సి.డి.ఎస్. ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఈ పౌష్టికాహార వారోత్సవాలు జరిగాయి.జాతీయ పౌష్టికాహార వారోత్సవాల భాగంగా జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అన్నప్రాసన చేసి చిన్నారులను ఆశీర్వదించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బలవర్ధక ఆహారం తీసుకుంటే వ్యాధినిరోధక శక్తి పెరగడంతో పాటు శరీరానికి విలువైన పోషకాలు అందుతాయన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యవిషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల టి.డి.పి. అధ్యక్షులు డేగల ప్రభాకర్, ఎం.పి.పి.కార్యంశెట్టి సుశీల, మేడికొండూరు జడ్.పి.టి.సి. గుంటుపల్లి సాంబశివరావు, సర్పంచ్ పెరికల వసుంధరాదేవి, సీడీపీఓ నూరాణి, అంగన్‌వాడీ టీచర్లు, మండల అధికారులు పాల్గొన్నారు.

## జియో 4జీకి మోడీ మోడలింగ్

**న్యూఢిల్లీ :** రిలయన్స్ సంస్థ రూపొందించిన జియో4జీ సర్వీసులకు ప్రధాని నరేంద్రమోడీ మోడలింగ్ చేస్తున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. ప్రధాని మిస్టర్ రిలయన్స్‌గా మారిపోయి, ముఖేష్ జేబులో ఇమిడి పోయారని ఆయన వరుస ట్వీట్లు చేశారు. రిలయన్స్ ప్రకటనల్లో మోడలింగ్ చేస్తూ ఉండండి, 2019 ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు మీకు బుద్ధి చెబుతారన్నారు. ముఖేష్ అంబానీ రిలయన్స్ ఉత్పత్తుల ప్రకటనల్లో ప్రధాని ముఖచిత్రాన్ని ప్రచురించడంతో క్రేజీవాల్ పై విమర్శలు చేశారు. ఆ సంస్థతో ప్రధాని ప్రమాదకరమైన స్నేహాన్ని కలిగి ఉన్నారన్నారు. డిజిటల్ ఇండియా ప్రాజెక్టును జియో 4జీకి అప్పగించారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ డిజిటల్ ఇండియా కలలను నెరవేరుస్తూ, జియో విప్లవాత్మక మార్పులు తెస్తుందని ముఖేష్ అంబానీ ప్రకటించడంపై క్రేజీవాల్ ఘాటు విమర్శలు చేశారు.

## ఏపీ సచివాలయంలో సమాచార శాఖ కార్యాలయం ప్రారంభం

**రాజధాని ప్రతినిధి-అమరావతి :** అమరావతి రాజధానిలోని తాత్కాలిక సచివాలమం నాల్గవ బ్లాకులో సమాచార, పౌరసంబంధాల శాఖ కార్యాలయాన్ని ఆ శాఖ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్థిక లోటు ఉన్నా అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. అనంతపురం జిల్లాలో కరువును పారదోలేందుకు సీఎం. చంద్రబాబు కృషి చేస్తున్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సమాచార శాఖ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్లు, సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టర్ విజయభాస్కర్, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి పి.ఉషాకుమారి, కమిషనర్ ఎం.డి. ఇక్బాల్ పాల్గొన్నారు.

# మా మంచి టీచరు 'మార్తా'

ఆమె



తాడికొండ సమితి ప్రెసిడెంట్ మల్లెల శ్రీనాథ్ చౌదరి నుంచి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకుంటున్న మార్తాజయరావు (ఫైల్)



కుటుంబ సభ్యులతో మార్తా...

రాజధాని ప్రాంతమైన రాయపూడిలో విద్యావికాసం కోసం గంజి.మార్తాజయరావు ఉపాధ్యాయురాలుగా చేసిన విశేష కృషిని తెలిసుకుందాం. 1959లో ఉపాధ్యాయురాలిగా వృత్తిని ప్రారంభించి1960 నుంచి 1963 వరకు తాను చదివిన పెదపణిదరంలోని లూథరన్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేశారు. క్రమశిక్షణ నేర్పుతూ విద్యార్థుల పట్ల ప్రేమాభిమానంతో ఆమె పాఠశాలను బోధించేవారు. 1963 నుంచి 1967 వరకు లూథరన్ స్కూలు రాయపూడిలో పని చేశారు. 1967 నుంచి 1975 వరకు రాయపూడి సమితి ప్రాథమికోన్నత పాఠశాలలో టీచర్‌గా పనిచేశారు. 1975 నుంచి 79లో పొన్నెకల్లులోను. 1978 నుంచి 93 వరకు రాయపూడి పాఠశాలలోను పనిచేసి, జిల్లాలో ఉత్తమ టీచరుగా ఆనాటి సమితి అధ్యక్షుడు మల్లెల శ్రీనాథచౌదరి నుంచి పురస్కారం అందుకున్నారు. భర్త గంజి జయరావు (ఎంఎ,బిఇడీ)తో రెండుసార్లు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డునందుకున్నారు. ఇంగ్లీషు బోధనలో ఆయనను మించిన వారు లేరని ఇప్పటకీ గ్రామస్థులు చెబుతుంటారు. పాఠాలు వల్లె వేయించడం, విద్యార్థులకు క్రమశిక్షణలో నడిపించడంలో ఆయనకు ఆయనేసాటి.. 1960 దశకంలో ఈ ప్రాంతం చాలా వెనుకబడి ఉండేది. చదువుకొనే విద్యార్థులు తక్కువ మంది. అదీ వెనుకబడిన తరగతులకు చెందిన కుటుంబాలు, మైనారిటీ విద్యార్థులు చాలా తక్కువ మంది చదువుకుంటానికి వచ్చేవారు. అయితే వారందరిలోను విద్యావ్యాప్తికి కృషిచేసిన వారు మార్తాజయరావు గారు ఆమె దగ్గర చదువుకున్న అనేక మంది అత్యున్నత పదవులను అలంకరించిన వారు ఉన్నత స్థాయిలోని వారు ఇప్పటికీ టీచర్‌ను దర్శించి, ఆమె ఆశీర్వాదాలు తీసుకుంటారు.

## రెస్టారెంట్స్

| | | |
|---|---|---|
| అతిథి | వెలగపూడి | 95023 505579, 9441 228460 |
| గోదావరి రుచులు | తుళ్ళూరు | 9703908055, 7569578055 |
| చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | 9963441052 |

## క్రీడా అవార్డుల సందడి



అవార్డుల ప్రదానం అనంతరం రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీతో ఫొటో దిగిన క్రీడాకారులు, కోచ్‌లు

**న్యూఢిల్లీ :** రియో ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన పీవీ సింధు, కాంస్య పతక గ్రహీత రెజ్లర్ సాక్షి మాలిక్‌లు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నుంచి ప్రతిష్టాత్మకమైన రాజీవ్ ఖేల్ రత్న అవార్డులు అందుకున్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జాతీయ క్రీడా అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఒలింపిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన షూటర్ జితూరాయ్, మహిళా జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ కూడా ఖేల్‌రత్న అవార్డులను అందుకున్నారు. వీరికి పురస్కారంతో పాటు రూ.7.5 లక్షల చెక్కును అందజేశారు. ఆరుగురు కోచ్‌లకు ద్రోణాచార్య అవార్డులను, 15 మందికి అర్జున అవార్డులను ప్రదానం చేశారు. నాగపురి రమేష్ (క్రికెట్), విశ్వేశ్వర్ నంది (జిమ్నాస్టిక్స్), ఎస్.ప్రదీప్‌కుమార్ (స్విమ్మింగ్), మహావీర్ సింగ్ (రెజ్లింగ్) లకు ద్రోణాచార్య పురస్కారం దక్కింది. అర్జున అవార్డుకు ఎంపికైన వినేశ్ ఫోగట్ (రెజ్లింగ్) వీల్ చైర్‌లోనే అవార్డుల ప్రధానోత్సవానికి హాజరైంది.

## కోనసీమ కల్పవృక్షానికి కష్టకాలం

- తెగుళ్లుతో కొబ్బరి రైతు కుదేలు
- కన్నెత్తిచూడని అధికారులు

**రాజధాని (అమలాపురం) :** కొబ్బరిని ఎక్కువగా పండించే రాష్ట్రాలలో మన రాష్ట్రం ఒకటి. ఆంధ్రప్రదేశ్‌లో లక్ష హెక్టార్లలో సాగవుతోంది. విస్తీర్ణంలో సగానికి పైగా ఉభయ గోదావరి, ఉత్తర కోస్తా, కృష్ణా, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో ఉంది. జిల్లాలో లక్షా 25 వేలు, ఒక్క కోనసీమలోనే లక్ష ఎకరాల్లో కొబ్బరి తోటలున్నాయి. కేరళ తర్వాత 'కోనసీమ' లోనే విస్తారంగా కొబ్బరిని పండిస్తున్నారు. కోనసీమ కల్పవృక్షంగా పేరు గడించిన కొబ్బరి నేడు ఎడాపెడా చీడపీడలతో తల్లడిల్లుతోంది. ఎకరాలకు ఎకరాలున్న పెద్ద రైతుకే కాదు సెంటు భూమి ఉన్న పేదవాడికీ కొండంత అండగా నిలబడుతున్న 'కొబ్బరిచెట్టు'ని తెగుళ్ళు సోకి నేలకొరిగాయి. అనంతరం 'ఇరియోఫిడ్ మైట్' (నల్లి తెగులు), ఎర్రముక్క పురుగు, ఆకుతేలు తదితర తెగుళ్లతో కోనసీమ కొబ్బరి కుదేలవుతోంది. రైతుల కళ్లెదుటే వేలాది ఎకరాల్లో తెగుళ్ళు విజృంభించి చెట్లు ఎండిపోతున్నాయి. తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలో ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం మండలాలతో పాటు కోనసీమలోని పలు ప్రాంతాల్లో కొబ్బరి చెట్లు తెగుళ్ళ బారినపడ్డాయి. సుమారు 2 వేల ఎకరాల పైబడి తెగుళ్ళు వ్యాపించాయి. కొబ్బరి చెట్లుకు నల్లి తెగులు, ఆకు తెగుళ్ళు సోకడంతో చెట్లు మాడిపోతున్నాయి. 'కన్న కొడుకు కంటే కొబ్బరి చెట్టును నమ్ముకోవడం మేలు' అనే నానుడి ఈ ప్రాంతంలో ఉంది. అలాంటి కొబ్బరి చెట్టు కళ్ళముందే మాడిపోతుంటే చూడలేని రైతు కన్నీటిపర్యంతమవుతున్నాడు. తెగుళ్ళ వల్ల దిగుబడి తగ్గిపోయి ఎగుమతులపై ప్రభావం పడుతోంది. ఆ మేరకు ఆదాయం పడిపోవడంతో కొబ్బరి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నివారణ చర్యలు చేపట్టాల్సిన ఉద్యానవన శాఖ అధికారులు, కొబ్బరి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు అటు వైపు కన్నెత్తి కూడా చూడడంలేదని రైతులు విమర్శిస్తున్నారు. అయితే వాతావరణంలో వచ్చే మార్పులతోనే చెట్లు ఎండి పోతున్నాయని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు. నష్ట నివారణ చర్యలు చేపట్టాలని రైతులు కొబ్బరి కోరుతున్నారు.

# సబ్సిడీ సిలిండర్ ధర రూ.2 పెంపు

**రాజధాని- న్యూఢిల్లీ :** రాయితీ వంట గ్యాస్(ఎల్‌పీజీ) సిలిండర్‌కు సుమారు రెండు రూపాయల మేర పెరిగింది. అయితే జెట్ ఇంధనం ధరను 3.8 శాతం మేర తగ్గించారు. ఢిల్లీలో 14.8 కిలోల సబ్సిడీ సిలిండర్ ధర రూ.425.06కు పెరిగింది. గతంలో రూ. 423.09గా ఈ ధర ఉందని ప్రభుత్వరంగ ఆయిల్ సంస్థలు పేర్కొన్నాయి. సబ్సిడీలను తగ్గించేందుకు ప్రతి నెల స్వల్పంగా ధర పెంపు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన జూలై నుంచి రాయితీ వంట గ్యాస్ సిలిండర్‌పై ధర పెంచడం ఇది మూడోసారి. ఆగస్టు 16న సిలిండర్‌కు 1.93 పైసలు ధర పెంచగా, జూలై ఒకటో తేదీన 1.93 పైసలకు ధర పెంపు జరిగింది. కిరోసిన్, ఎల్‌పీజీలపై రాయితీలు తొలగించేందుకు డీజిల్ విషయంలో తీసుకుంటున్న చర్యలే చేపట్టాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. సబ్సిడీల తొలగింపునకు ప్రతి నెల 50 పైసల పెంపును మునుపటి యూపీఏ ప్రభుత్వం చేపట్టిన తర్వాత 2015 నవంబరులో డీజిల్ ధరలను క్రమబద్ధీకరించారు. కిరోసిన్ విషయంలో, పది నెలలకుగాను ప్రతి నెల లీటరుకు 25పైసలు పెంచాలని ఆయిల్ కంపెనీలు నిర్ణయించారు. కిరోసిన్ ధరలో మూడోసారి పెంపు జరిగింది. కిరోసిన్ రహిత రాష్ట్రాలుగా ప్రకటించిన ముంబయి, ఢిల్లీలలో ప్రస్తుతం లీటరు కిరోసిన్ ధర రూ.15.93గా ఉంది. దేశ రాజధానిలో సబ్సిడీ కిరోసిన్ పంపిణీ లేదు. అలాగే , 12 సిలిండర్ల కోటా తర్వాత వినియోగదారులు కొనుగోలు చేసే రాయితీయేతర 14.2 కిలోల వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.20.5 పైసల మేర తగ్గించారు. ఢిల్లీలో రాయితీయేతర వంట గ్యాస్ సిలిండర్ ప్రస్తుత ధర రూ.466.50 కాగా అంతకుముందు రూ.487 గా ఉంది. ఆగస్టు ఒకటి నుంచి ధరను రూ.50.5 కు తగ్గించారు. వైమానిక టర్బన్ ఇంధనం(ఏటీఎఫ్) ధరను 3.8 శాతానికి తగ్గించారు. ఏటీఎఫ్ లేదా జెట్ ఇంధనం ధర ఢిల్లీలో లీటరుకు రూ.1,795.5 లేదా 3.8 శాతం తగ్గించడం ద్వారా దాని ధర రూ.45,411.18కి చేరింది. సబ్సిడీయేతర కిరోసిన్ ధర లీటరుకు గతంలో ఉన్న రూ.48.41 నుంచి రూ.51.07కు పెరిగింది.

## పోషకాహారానికి రూ.960 కోట్లు

**రాజధాని ప్రతినిధి - తుళ్ళూరు :** వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో 3వ బ్లాక్‌లోని మొదటి అంతస్తులో మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యాలయాన్ని ఆ శాఖా మంత్రి పీతల సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 7 వేల అంగన్‌వాడీ భవనాలకు నిధులకేటాయింపు ఫైలుపై, ప్రతిభావంతులకు జాతీయ అవార్డుల ఫైలుపై సంతకం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మాతా, శిశు మరణాలు లేకుండా పోషకాహారాన్ని అందించేందుకు సంవత్సరానికి రూ.960 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజులలో మైనింగ్ ఆదాయం రూ.20 వేల కోట్లు లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని, దాని వలన రాష్ట్రానికి పరిశ్రమలు, పన్నురాయితీలు వస్తాయన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రత్యేక హోదాపై చేసిన వాఖ్యలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామని, సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంఘ అధ్యక్షుడు మురళీకృష్ణ, శాఖ అధికారలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుకు రెండో అధికార భాషగా గుర్తింపునివ్వాలి: తుర్లపాటి

**రాజధాని ప్రతినిధి, (విజయవాడ) :** చారిత్రాత్మిక ప్రాధాన్యత ఉన్న మన తెలుగు భాషకు రెండో అధికార భాషగా గుర్తింపు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు కోరారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు కళావాహిని, కళాభారతి, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేశారు. చూస్తూ ఉంటే మేస్తూ పోయిందన్న సామెతకు మనం ఊతమిస్తున్నామని అనిపిస్తుందని కుటుంబరావు అన్నారు. మన నిస్తేజాన్ని ఆసరాగా తీసుకుని తమిళులు తమ భాషకు ప్రాచీన హోదా సాధించారని అంతేకాకుండా రెండో అధికార భాషగా గుర్తింపు పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో పలువురు దానిని అడ్డుకున్నారని తెలిపారు. ఎంతో ప్రాచీన్యత కలిగిన తెలుగుకు తగిన గౌరవం లభించే విధంగా ప్రతిఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడేది తెలుగు భాషేనని దీనిని రెండో అధికార భాషగా గుర్తింపును ఇవ్వాలని ఆయన కోరారు. గోళ్ల నారాయణరావు, సింగంశెట్టి పరబ్రహ్మం, జయంతి చక్రవర్తి, చింతకాయల చిట్టిబాబు, కోనాడ అశోక్ సూర్య, డి.చంద్రశేఖర్, మద్దెల శ్యామ్‌ప్రసాద్, పరిమి భాస్కరశర్మ, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడ ఎడ్యుకేషన్ :** నన్నయ , సోమనాథుడు, తిక్కన, విన్నకోట పెద్దన్న లాంటి వారు తెలుగు భాషను కావ్యస్థం చేశారని ఆంధ్రలయోలా కళాశాల తెలుగు శాఖ పూర్వాధిపతి ఆచార్య మెట్టా వెంకటేశ్వరరావు అన్నారు. పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ మినీ ఆడిటోరియంలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెట్టా మాట్లాడుతూ దృఢ సంకల్పుడైన గిడుగు రామ్మూర్తి తెలుగు భాషోద్యమానికి ఎనలేని సేవలు అందించారన్నారు. గ్రాంథిక భాషను వ్యవహారిక భాషగా మార్చి సామాన్యులకు తెలుగును అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు. తెలుగు భాషపై స్పష్టత, ఇష్టత కలిగిన ఎందరో మహానుభావులు దీని పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, తెలుగు శాఖాధిపతి డాక్టర్ వై. విజయానందరాజు, అకాడమి పరిపాలనా విభాగాధిపతి టి.రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ కమాండెంట్‌గా సింధు



**న్యూఢిల్లీ :** దేశంలో అతిపెద్ద పారా మిలటరీ దళం సీఆర్‌పీఎఫ్‌కు ప్రచారకర్తర (అంబాసిడర్‌గా) రియో రజత గ్రహీత పీవీ సింధు వ్యవహరించనుంది. ఆమెకు సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ హోదా ఇవ్వనున్నారు. త్వరలో జరిగే వేడుకలో సింధుకు కమాండెంట్ హోదా బ్యాడ్జ్‌లు అందజేసేందుకు అన్ని రకాల అనుమతులు ఇవ్వాల్సిందిగా అధికారులు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ప్రతిపాదించినట్లు సమాచారం. అంతకు ముందే సీఆర్‌పీఎఫ్ సింధు సమ్మతి తీసుకుందని తెలుస్తోంది. సీఆర్పీఎఫ్‌లో హోదా అంటే ఎస్పీతో సమానం. దాదాపు వెయ్యి మంది సిబ్బంది వీరి పరిధిలో ఉంటారు. గతంలో క్రికెటర్ విరాట్ కోహ్లీని బీఎస్‌ఎఫ్ తమ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది.

# బెజవాడలో నయీం జాడ లేదు



**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గ్యాంగ్‌స్టర్ నయీమ్ బాధితులు నగరంలో ఎవరూ లేరనీ, విజయవాడ సీపీ గౌతమ్ సవాంగ్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో విలేకరులకు తెలిపారు. ఇంత వరకూ నయీమ్ వల్ల ఇబ్బందులు పడ్డామని ఏ ఒక్క బాధితుడు తమకు ఫిర్యాదు చేయలేదన్నారు. ఒకవేళ బాధితులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు.గతంలో తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ ఏ స్కామ్ జరిగినా విజయవాడకు లింక్‌లు ఉండేవని, నయీమ్ గ్యాంగ్ విషయంలో అలాంటి లింకులు ఏమీ బయటపడలేదన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో పనిచేసిన పోలీసు అధికారులు కొందరిని తెలంగాణ సీఐడీ అధికారులు మీడియాలో మాత్రమే తాను చూశానని ఇక్కడ పోలీసులకు తెలియదని అన్నారు. తెలంగాణ పోలీసులు తమను అసలు సంప్రదించలేదని చెప్పారు. తెలంగాణ సీఐడీ అధికారులు అలాంటి ఘటనలు జరిగినప్పుడు తమ దృష్టికి తీసుకొస్తారని ఆయన వివరించారు. ఇప్పటికైతే తమకు ఒక్క ఫిర్యాదు కూడా అందలేదన్నారు. కొత్త రాజధానిలో ఎలాంటి మాఫియాలు లేవనీ, వాటిని మొగ్గలోనే తుంచేలా సిటీ పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని స్పష్టం చేశారు. నగరంలో శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసులు అనుసరిస్తున్న విధానాల వల్ల అసాంఘిక శక్తులను అరికట్టగలిగామన్నారు.

**పుష్కరాల్లో 20 గ్యాంగ్‌లు**

కృష్ణా పుష్కరాలు జరిగిన 12 రోజుల్లో వివిధ చోరీలకు పాల్పడిన 20 గ్యాంగ్‌లను పట్టుకున్నామని సీపీ తెలిపారు. రూ.28 లక్షల సొత్తు చోరీకి గురైందనీ, దాన్లో రూ.18.98 లక్షలు రికవరీ చేశామని తెలిపారు. 20 గ్యాంగుల్లో 228 మంది సభ్యులు ఉన్నారని, వారిలో 15 గ్యాంగ్‌లను అదుపులోకి తీసుకున్నామనీ, 138 మందికి శిక్షలు కూడా విధిస్తామన్నారు. పుష్కరాల సమయంలో మొత్తం 78 కేసులు నమోదయ్యాయనీ, 58 కేసులు గుర్తించామన్నారు. పరారీలో ఉన్న ముఠా సభ్యుల కోసం గాలింపులు చేస్తున్నామని, వీరిలో ఎక్కువ మంది అంతర్రాష్ట్ర ముఠాలకు చెందిన వారని తెలిపారు.

**సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాల అదుపు....**

పుష్కరాల సమయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా ఉపయోగించడం వల్లే దొంగల ముఠాల నుంచి యాత్రికులకు రక్షణ కల్పించగలిగామని గౌతమ్ సవాంగ్ తెలిపారు. గోదావరి పుష్కరాల అనుభవాలు కృష్ణా పుష్కరాల్లో పోలీసులకు ఎంతో ఉపయోగపడ్డాయని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనల వల్ల స్థానికులు కొంత మేరకు ఇబ్బందులు పడినప్పటికీ పుష్కరాలు సక్సెస్ చేయడంలో వారు చూపిన ఓర్పుకు ధన్యవాదాలన్నారు. ఐదు నెలల ముందు నుంచి పడిన కష్టంతో పుష్కరాలు ప్రశాంతంగా జరగడం మరిచిపోలేదని తెలిపారు.మొదటి రోజుల్లో ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేసినా తరువాత సడలించడం ద్వారా యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. కార్యక్రమంలో జేసీపీ హరికుమార్, డీసీపీలు పాల్గొన్నారు.

# శరవేగంగా ఎయిమ్స్ నిర్మాణం

కేంద్రమంత్రి జేపీ నడ్డా



**తిరుపతి :** రాజధాని ప్రాంతం మంగళగిరిలో నిర్మిస్తున్న ఎయిమ్స్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ వైద్య సంస్థగా తీర్చిదిద్దుతామని, రూ.1,681 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా వెల్లడించారు. స్థానిక ఫార్చ్యూన్ రిట్జ్ హోటల్‌లో జరిగిన 3వ ఆరోగ్య పరిరక్షణపై జాతీయ సెమినార్‌లో మంత్రి పాల్గొన్నారు. ప్రజా ఆరోగ్య సంరక్షణా వ్యవస్థ-పునరుత్పత్తి ఆవిష్కరణలు అనే అంశంపై 3 రోజులు జరిగే వర్క్‌షాపును జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు. మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ ప్రాణాంతక, ప్రమాదకర వ్యాధుల నుంచి ప్రజలను రక్షించేందుకు అత్యాధునిక వైద్యసేవలను అన్ని రాష్ట్రాలకు అందించడానికి తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా కృషి చేస్తున్నదని తెలిపారు. భారతదేశం డిజిటల్ ఇండియాగా ఉండాలన్నది ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆశయమని తెలిపారు. నా హాస్పటల్ అనే యాప్‌ను, ఐపోస్టర్‌ను విడుదల చేశారు. కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ మాతాశిశు మరణాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని చెప్పారు. మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ వైద్యసేవ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 19 పరీక్షలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో 40 పరీక్షలు, ప్రాంతీయ ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రులలో 63 పరీక్షలు ఉచితంగా చేస్తున్నామన్నారు. జాతీయ డయాలసిస్ కార్యక్రమాన్ని గూడూరు, శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రులలో రిమోట్ ద్వారా మంత్రులు ప్రారంభించారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం మంత్రి నడ్డా పత్రికా సమావేశంలో మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం ఏపీకి 1423 కోట్ల రూపాయలు ఇచ్చామన్నారు.మంగళగిరిలో ఎయిమ్స్‌ను ప్రపంచంలోనే అత్యున్నత వైద్య సంస్థగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జాతీయ సెమినార్‌లో 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలు, 272 మంది ప్రతినిధులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. కేంద్ర ఆర్యోగ ప్రిన్సిపాల్ సెక్రటరీ సీకే మిశ్రా, అరుణ్‌పాండే, మనోజ్ జిలానీ, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, తిరుపతి సబ్‌కలెక్టర్ హిమాంషుశుక్లా తదితరులు పాల్గొన్నారు.

# కరువుపై సమగ్ర నివేదిక



సీఎం చంద్రబాబు నాయుడు

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న కరవు పరిస్థితులపై అధికారులు సమగ్రంగా నివేదిక తయారు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా వివిధ శాఖల అధికారులతో కుప్పం నుంచి మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల వల్ల తలెత్తిన కరువును కేంద్ర ప్రభుత్వానికి సకాలంలో నివేదించాలన్నారు. ఇందుకోసం ఆయా శాఖల అధికారులు ప్రస్తుత పంటల పరిస్థితి, ఇప్పటి వరకు నమోదైన వర్షపాతం, వర్షపాతలోటు వివరాలను సమగ్రంగా వివరిస్తూ నివేదిక సిద్ధంచేయాలని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన విద్యుత్, జలవనరుల శాఖ, రెవిన్యూ, శాఖలన్నీ కరువు నివారణ చర్యల్లో భాగస్వాములై సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హంద్రీ, నీవా ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నారు. కేసీ కెనాల్, ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కమాండ్ కంట్రోల్ రూంలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో పంట కుంటల వివరాలతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధంచేయాలనీ, రాయల సీమలో తవ్విన పంట కుంటల్లో నీటి అందుబాటుకు సంబంధించిన సమాచారం తెప్పించుకోవాలని కోరారు. కరువు నివారణపై విద్యార్థులు అధ్యయనం జరపాలి. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల నుంచి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని అధిగమించడం ఎలా అనే అంశంపై విద్యార్థులు పరిశోధనలు జరిపే విధంగా సూచనలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు మేధావులు దీనిపై ఆలోచించాలన్నారు.

**పుష్కరాల పనులు సమిష్టి కృషితో విజయవంతం**

పుష్కరాల పనులు సమిష్టి కృషితో విజయవంతం చేశారని అధికారులను సీఎం అభినందించారు. అదే స్ఫూర్తితో పంట సంజీవిని కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పంటలు ఎండ కుండా చూడాలన్నారు. డ్రైస్పెల్ మిటిగేషన్‌తో మన రాష్ట్రంలో అమలు చేస్తున్న పంట సంజీవిని, రెయిన్ గన్ టెక్నాలజీ ప్రపంచానికే ఒక నమూనా కావాలని సీఎం అన్నారు. రాయలసీమలో 15 లక్షల ఎకరాల్లో రెయిన్ గన్స్ వాడేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. వారందరికి సకాలంలో రెయిన్ గన్స్ అందిస్తేనే ప్రయోజనం ఉంటుందన్నారు. మరో నెల రోజుల పాటు రాయల సీమలోని 4 జిల్లాల్లోని పంటలను కాపాడేందుకు శ్రమిస్తే ఫలితాలు వస్తాయన్నారు. పంట సంజీవిని పథకం విజయవంతానికి జన్మభూమి కమిటీలు సైతం పనిచేయాలన్నారు.


## క్లాసిఫైడ్స్

**వివాహ బంధం**
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
**షేఖ్ జానీ : 9985394613**
అయ్యప్పనగర్, విజయవాడ.

**REALESTATE**

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎస్. రామోహనరావు : 8801933160, మందడం.

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను.
సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను.
ఫోన్ : 9676844442

**TRADERS**

**దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్ & జిరాక్స్ తీయబడును**
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
**కౌసర్ : 9989035143, రాయపూడి.**

**ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్**
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
**షేక్ జానీ, సెల్ : 9948450791**

**సాయి గణేష్ ట్రైలర్స్**
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
వెలగపూడి, గుంటూరు జిల్లా
(అమరావతి సచివాలయ ప్రాంతం):522503
ఫోన్ : 7382371111, 9640811333

**రేమండ్ టైలర్స్**
మెయిన్ బజారు, తుళ్ళూరు

**చంద్రిక ట్రేడర్స్**
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

**కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్**
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రెస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
**సెల్ నెం. 9848407935**

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell: 90324 50197

## 12 రాశుల ఫలితాలు సెప్టెంబరు 4 - 11

**మేషరాశి :** 07సం॥ నుండి 13 సం॥ వయస్సు వారికి అవమాన భంగములు ఆర్థిక వృత్తి బందు మిత్ర సపరివారం వల్ల వృత్తి వ్యతిరేకతలు వివాహాది శుభకార్యాలు అనుకోకుండా అదృష్టం లాటరీ యోగంలా జీవితం నడుస్తుంది. శుభ, అశుభ మిశ్రమంలో నడుస్తుంది. అతి కష్టంమీద చేయు వృత్తి కర్త, కర్మక్రియలు ఫలించుతాయి. అంతర్గత: దైవభక్తి క్రియలు ఆచరించటం వల్ల శుభఫలితాలు కన్పించును.

**వృషభరాశి:** 13 సం॥ నుండి 20సం॥ వయస్సు కుటుంబ వృద్ధి సుఖసంతోషాలకు ఖర్చులు చేయుదురు. గృహ ఉపయోగ అలంకరణ వస్తువులు గృహం అందంగా దిద్దుకొనుట సంతానం అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయుదురు. ధైర్యసాహసాలు మొండితనం పట్టుదలతో ప్రతికార్య క్రమంను శుభముగా చేయుదురు. అంతర్గత: స్త్రీలు వారి అదృష్టం కుటుంబ అభివృద్ధి కోసం అధిక శ్రమను చేయుదురు.

**మిధునరాశి :** 20 సం॥ నుండి 26 సం॥ వయస్సు వారికి తండ్రి ఆర్థికరమైనకష్టములు ఉండుట ప్రతికార్యక్రమములు ధైర్యంగా పోరాడి శుభములు పొందుతారు. ఆర్థికం కావలసినంత వరకు ధనప్రాప్తి కలుగును. చేయువృత్తి ఉద్యోగులందు చిత్ర విచిత్ర విన్యాసాలుగా అధికారులు ప్రవర్తిస్తారు. అంతర్గత: శారీరక మానసిక బలహీనతలు పొందును. సంతాన అభివృద్ధి కోసం అధిక శ్రమ.

**కర్కాటక రాశి:** 27సం॥ నుండి 32 సం॥ వయస్సు వారికి సర్వసుఖసౌఖ్య భోగాలు ధైర్యసాహసాలుతో ప్రకటించి ఆనంద జీవితం అనుభవించుట వివాహాది శుభకార్యాలు వల్ల స్త్రీల వల్ల దినదినాభివృద్ధి పొందుతారు. అంతర్గత: సంతానం విషయంలో చికాకులు ఆందోళన ఆతురత సంతానం. సంసార సౌఖ్య లోపాలు ఉంటాయి. స్త్రీలు/ భార్య, తల్లి వల్ల లాభాలు సర్వసుఖాలు పొందుతారు. అంతా హ్యాపీ లైఫ్.

**సింహరాశి:** 33సం॥ నుండి 39 సం॥ వయస్సు వారికి శారీరక మానసిక బలం అదృష్టం లాటరీ యోగం దినదినాభివృద్ధి భవిష్యత్‌ను ముందే ఊహించుట జ్యేష్ఠ సోదర, సోదరీమణులు వారి అభివృద్ధి గురించి ఆలోచించుట సర్వసుఖసౌఖ్యాలు అనుభవించుట సంతానం వల్ల అంతర్గత: అప్త అవమానభంగములు ఆరోగ్య విషయాలలో మానసిక టెంక్షన్స్ అందరు గురించి ఆలోచించటమే వ్యక్తిగత సంసార జీవితం సౌఖ్యం తక్కువ.

**కన్యరాశి:** 40సం॥ నుండి 45 సం॥ రాల వయస్సువారికి నిల్వధనం దర్మ, దైవ దాన క్రియలు ఆచరించుట ప్రతి విషయం అడిగి తెలుసుకొనుట సంతానం విషయంలో చికాకులు వ్యసనాలు ఆందోళనలు ప్రతి విషయంలో జీవన పోరాటం అనేక అనుభవాలు భార్య/భర్త/ స్త్రీ, పురుషులకు ఒక్కరికి ఆరోగ్య సమస్యల సంసార జీవితం లోపం తల్లి గృహ సర్వ సుఖ సౌఖ్యాలు అంతర్గత: ఆరోగ్య లోపం వృత్తి వ్యవహారాల చికాకులు.

**తులారాశి :** 46సం॥ నుండి 52 సం॥ రాల వయస్సు వారికి శారీరక మానసిక బలహీనంలో నిదానంగా దినదినాభివృద్ధి ఆటంకములతో చేయు కర్త,కర్మ, క్రియలు ఫలించుట సంతానం అభివృద్ధి విద్యా, వృత్తి వ్యవహారాలందు చికాకులు చేసిన కృషి ఫలించక గుర్తింపు లేకుండుట సన్యాసంలో రాజయోగంతో తృప్తిపడుట ఎదో మొత్తం మీద సంతోషంగా జీవితం గడుపుతారు.

**వృశ్చికరాశి :** 53 సం॥ నుండి 58 సం॥రాల వయస్సు వారికి వృత్తి వ్యవహ్వారాలందు వ్యాపారాలందు అధికారులు ఒత్తిడులు అనుభవించుట అనేక మానసిక టెంక్షన్స్‌గృహ, వాహన, తల్లి, తండ్రి సర్వ సుఖములందు చికాకులతో జీవితం గడుపుట పోయింది. దక్కింది అనిపించుకొనుట వివాహాది శుభకార్యాలు అనుకూలించుట లభించుట ఏదిఏమి అయినను అటంకములతో సర్వకార్యాలు జరుగును.

**ధనస్సురాశి :** 59 సం॥ నుండి 65 సం॥రాల వయస్సు వారికి వివాహాది శుభకార్యాలు ప్రేమ సంబంధ వ్యవహారాలు వృత్తి స్థానంలో కలుగుట అందరి అనుకూలతలు లభించును. ధనబలం దైవదర్మదాన క్రియలు అన్ని విషయాలు అడిగి తెలుసుకొని ఖర్చులు చేయుట. అంతర్గత: హార్ట్ ఉదరం, అంగస్థానం సంబంధిత అనారోగ్యంకు అవకాశం జాగ్రత్తలు ప్రతి విషయంలో పాటించును మంచిది.

**మకరరాశి :** 66 సం॥ నుండి 72 సం॥రాల వయస్సు వారికి ఆందోళన ఆతురత తొందరపాటు సోదర, సోదరీమణులు, స్త్రీ సంతానం ప్రతి ఒక్కరితో ఆస్తిపాస్తులు విషయంలో చికాకులు, ఒప్పద అధికారులు గవర్నమెంటు వల్ల నష్టములు ఒత్తిడులు జీవితంలో కొత్త కొత్త అనుభవాలు జీవితం సర్వం నీచపొందినట్లు అగును. భవిష్యత్ అనేక ఆలోచనలు చేయును. భయంలేదు అంతర్గత: భయందోళనలు.

**కుంభరాశి:** 73 సం॥ నుండి 78సం॥రాల వయస్సు వారికి అనేక మానసిక టెంక్షన్స్ వృత్తి, వ్యవహారాలందు ప్రతి విషయంలో ఆటంకాలు గుర్తింపు లేకపోవుట భార్య,భర్తలకు ఒక్కరి మీద ఒకరికి అనిన బాధ్యతలు మోయవలసివచ్చును. గృహ అలంకరణ వస్తువులకు ఖర్చులు చేయుదురు. నోటి మాటతో సర్వ కార్యాలు అనుకూలించును. పెద్దలు , అధికారులు ఒత్తిడులు గురి అగును. జీవితం సన్యాసయోగంలో రాజు/రాణిగా అనుభవించుట.

**మీనరాశి :** 0 నుండి 6సం॥ రాల వయస్సు వారికి దైవ , దాన, దర్మ భక్తి క్రియలు భార్య, భర్తలలో ఒక్కరికి జీవితం ఆటంకములతో జీవన పోరాటం చేయుదురు. బందుమిత్ర సోదర, సోదరీమణులు వల్ల ఆటంకములతో పనులు పూర్తి అగును. అంతర్గత: శక్తి ఉపయోగించి సర్వ కార్య సుఖములు అనుభవించుట, స్త్రీలు అధిక శ్రమను చేయుట దినదినాభివృద్ధి హస్త సంగీత సాహిత్య లలిత కళాలందు లాభం ఆనందం, అదృష్టం లాటరీ యోగం కుటుంబ వృద్ధి చెందును. సంసార లోపం.

# ఎవరెవరు ఏ గింజలను, ఎంత తినాలి?

ఆరోగ్యం



డాక్టర్. మంతెన సత్యనారాయణ

మొలకెత్తిన విత్తనాలను 4,5 సం॥రాలు వచ్చిన పిల్లల దగ్గర్నుండీ ముసలి వారి వరకు అందరూ తినవచ్చు. నమలలేని వారు ఈ గింజలను వడల పిండిలాగా ముక్కచక్కాగా (మరీ మెత్తగాకాకుండా) నూరుకుని చప్పరించి మింగవచ్చు. మిగతా వారు నమిలి తినాలి. సరిగా నమలకపోతే ముక్కలు ముక్కలుగా అరగనట్లుగా విరేచనం ద్వారా వచ్చేస్తాయి. మొలకెత్తిన విత్తనాలను సాయంకాలం 6,7 గం॥ల ప్రాంతంలో తినకూడదు. చాలా మంది అప్పుడే కొని తింటూ ఉంటారు. అన్నింటికంటే ఉదయం పూట తినడం శ్రేష్ఠం. ఎప్పుడన్నా కుదరకపోతే అప్పుడప్పుడు మధ్యాహ్నం భోజనం లాగా తినండి. వేరుశెనగ పప్పులను నానబెడితే సరిపోతుంది. వాటికి మొక్కలు అక్కర్లేదు. పచ్చి కొబ్బరిని యథావిధిగా తినవచ్చు. నాన పెట్టిన వేరుశెనగ పప్పులను, పచ్చి కొబ్బరిని (ఒక చెక్క నుండి కాయ వరకు) ఎదిగే వయసులో నున్న పిల్లలు బాగా, ఎండలో పనిచేసేవారు, బరువు పెరగవలసిన వారు, కండపట్టాలనుకునే వారు, నీరసం ఎక్కువగా ఉన్నవారు. తప్పనిసరిగా తినాలి. షుగరు వ్యాధ్యి ఉన్నవారు పూర్తిగా ఈ రెండింటినీ మొలకెత్తిన విత్తనాలతోపాటు మానండి. బరువు తగ్గవలసిన వారు, కొలెస్ట్రాల్ తగ్గవలసిన వారు, వేరుశెనగపప్పులను మానండి. పచ్చి కొబ్బరిని కొద్దిగా తినండి. బరువు తగ్గాలనే వారు, షుగరున్నవారు మొలకెత్తిన విత్తనాలు 3,4 రకాలను బాగా తినాలి. అయినా షుగరు, బరువు పెరగవు. వేరు శెనగపప్పులు, కొబ్బరి తినేవారు. వాటితోపాటు 2,3 రకాల మొలకలను తప్పనిసరిగా పెట్టుకుని తింటే మంచిది. మొలకలను ఒక దోసెడు నిండా (అన్నీ కలిపి) ప్రతిరోజూ తినవచ్చు. పొట్టకు సరిపడా తినండి. గ్యాస్ ట్రబుల్ ఉన్నవారు, బాగా మలబద్ధకం ఉన్నవారు, ఆకలి అసలు వేయనివారు మొలకల టిఫిన్ 10,15 రోజులు మాని, పండ్లు టిఫిన్‌గా తింటే మంచిది. ఆ తరువాత మొలకలు తినవచ్చు. ఈ మొలకలతో ఖర్జూరం పండ్లను నంజుకుని తినవచ్చు. బెల్లం వాడవద్దు. షుగరున్న వారు తినకూడదు. బరువు తగ్గవలసినవారు 7,8 పండ్లు వరకూ తింటే, సన్నగా ఉన్నవారు, నీరసం ఎక్కువగా ఉన్నవారు రక్తం తక్కువగా ఉన్నవారు 10,15 ఖర్జూరం పండ్లను ప్రతిరోజూ ఉదయం తినడం ఎంతో మంచిది. ఈ మొలకలను ఉదయం పూట తినమంటున్నాము. మరి రోజూ తినే టిఫిన్ సంగతేమిటని అందరి అనుమానము. ఇక వాటితో మనకి ఋణం తీరిపోయింది. ఇంకా ఇడ్లీలు, దోసెలు తింటూ ఉంటే మన ఆరోగ్యం ఇంత కంటే దిగజారి పోతుంది. కాబట్టి వాటిని నెలలో 3,4 సార్లుగా ఎప్పుడన్నా తినండి. రోజూ మాత్రం మొలకలనే తినండి. మొలకలు తినేప్పుడు వాటితో పాటు ఉడికినవి ఏమీ తినకూడదు. ఇక రోజులో మిగతాటైములో గింజలను మనం వాడకుండా గింజల్లో లాభాన్నంతా ఉదయ్యాన్నే అందిద్దాము. స్త్రీలకు ఎంత లభామో చూడండి. రేపటి నుండి ప్రొద్దున్నే హడావిడి పడుతూ టిఫిన్లు, చట్నీలు చేయవలసిన పనిలేకుండా నలుగురికీ నాలుగు మూటలు కట్టి ఎవరి మూట వారికి పారేస్తేపనై పోతుంది. సుఖపడటం తెలియాలి. ట్లొచ్చినా వీటి తోనే మర్యాద చేద్దాం. ఈ మంచి అలవాటును వారికి కూడా నేర్పిద్దాం.

# ప్రచారార్భాటామేనా..?

### రాజధానిలో తాండవిస్తున్న అపరిశుభ్రత



తుళ్ళూరు, రాయపూడి మధ్యలో ఉన్న చెత్తాచెదారం, వ్యర్థాలు

**రాజధాని ప్రతినిధి :** "స్వచ్ఛభారత్.. స్వఛ్ఛాంధ్రప్రదేశ్ అంటూ చేస్తున్న ఆర్భాటం ప్రకటనలకే పరిమితం అవుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలంటూ అధికార గణం, ప్రజా ప్రతినిధులు మొక్కుబడి కార్యక్రమాలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని వాస్తవ పరిస్థితులను గమనిస్తే బోధపడుతుందన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. చీపుర్లు చేతపట్టుకొని రోడ్లు ఊడ్చేసి ఫోటోలకు ఫోజులిచ్చి ఆ తరువాత మిన్నకుండిపోతున్నారని ప్రజానీకం మండిపడుతోంది. రాజధాని నిర్మాణ నేపథ్యంలో తుళ్ళూరు, దొండపాడు, రాయపూడి, ఐనవోలు తదితర రాజధాని గ్రామాల్లో చెత్త నిల్వలు, వ్యర్థాలు పేరుకుపోతున్నాయి.

రాజధాని కారణంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ వర్గాల ప్రజలు ఇక్కడకు రావడంతో ప్లాస్టిక్, ఇతర వస్తువుల వినియోగం పెరిగింది. గ్రామాల్లో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్, చెత్త, ఇతర వ్యర్థ పదార్థాలను పడవేస్తున్నారు. పొలాలు ఖాళీగా దర్శనమిస్తుండడంతో వాటిల్లోనూ వ్యర్థ పదార్థాలను నిర్లక్ష్యంగా విసిరేస్తున్నారు. తుళ్ళూరు, రాయపూడి మధ్య పొలాల్లో పెద్ద ఎత్తున వ్యర్థపదార్థాలను తెచ్చివేయడంతో ముక్కుపుటాలదిరేలా దుర్వాసన వెదజల్లుతోంది. పంచాయితీ సిబ్బంది లాగుడుబండ్లు ద్వారా చెత్తాచెదారం, వ్యర్థాలను ఊరిబయటకు తరలించి తగలపెడుతున్నారు. అయినప్పటికీ అవసరమైన మేరకు లాగుడుబండ్లు లేకపోవడంతో పాటు పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య తక్కువ ఉండడటంతో పారిశుద్ధ్యం మెరుగుకు అవసరమైన చర్యలను పూర్తి స్థాయిలో చేపట్టలేకపోతున్నారన్న విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. చిరు వ్యాపారులు, గృహస్థులు తదితర వర్గాలకు చెందిన వారికి పారిశుద్ధ్యం పట్ల అవగాహన లేకపోవడం సమస్యను జటిలం చేస్తోందని పంచాయితీ అధికారులు వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రధాన కేంద్రాల్లో చెత్తకుండీలను ఏర్పాటు చేయడంతో పాటు డంపింగ్ యార్డులను ఏర్పాటు చేయడం ద్వారా స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదం కార్య రూపం దాల్చుతుందని, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలన్న అభిప్రాయం రాజధాని ప్రాంతంలో వ్యక్తమౌతోంది.



గుంటూరు జిల్లా మల్కాపురంలో (సచివాలయ ప్రాంతం) ఉపాధి పనులు లేక ఖాళీగా ఉన్న కూలీలు

# సంక్షేమ రంగాలకు నిధులేవి ?

**కోచి :** సామాజిక, సంక్షేమ రంగాలైన విద్యతో సహా పలు కీలకరంగాలపై రెండేళ్లుగా ప్రభుత్వం భారీగా నిధులు తగ్గించిందని ఉప రాష్ట్రపతి ఎమ్ హమీద్ అన్సారీ ఆందోళన వ్యక్తం చేశారు. దేశాభివృద్ధిలో కీలకరంగాలైన ప్రజా సంక్షేమానికి నిధులను మరింత పెంచాలనీ, తద్వారా తల్లిదండ్రుల ఆదాయం పిల్లల విద్యపై ప్రభావం చూపదని పేర్కొన్నారు. ప్రజాభివృద్ధి పథకాలైన పాఠశాల విద్య, ఆరోగ్య రంగాలు సమాజాభివృద్ధిలో కీలక రంగాలనీ, వీటికి సముచిత ప్రాధాన్యత కల్పించని ఎడల దేశ లక్ష్యానికి అవరోధంగా మారుతుందన్నారు. కోచిలోని ప్రొఫెసర్ కేవి థామస్ విద్యాధన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాధనం ప్రాజెక్టు నాలుగువ దశ ప్రారంభోత్సనికి విచ్చేసిన అన్సారీ మాట్లాడుతూ, విద్యపై ప్రభుత్వ వ్యయం జీడీపీలో 3.5 శాతంకన్నా తక్కువేననీ, వివిధ జాతీయ విద్యా విధానాలలో ఇది ఆరుశాతంగా ఉందనీ అన్సారీ తెలిపారు. బడ్జెట్‌లో కేటాయించిన 52 శాతంలో సర్వ శిక్షాఅభియాన్ (ఎస్ఎస్ఏ) పథకం కింద సగానికిపైగా ప్రాథమిక విద్యకే కేటాయించారనీ , 2012-13 కాలంలో ఈ సంఖ్య రూ.23,873 కోట్ల నుండి 2016-17 కాలంలో రూ.22,500 కోట్లకు తగ్గిందనీ తెలిపారు. ప్రధానంగా ప్రాథమిక విద్య ప్రభుత్వ ప్రధాన బాధ్యతనీ, కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలనుండి ఎస్ఎస్ఏ వంటి పథకాల ద్వారా 60శాతం ప్రభుత్వ స్కూళ్లు, ఎయిడెడ్ పాఠశాలల్లోనే ఉన్నారన్నారు. రెండేళ్లుగా సమగ్ర శిశు అభివృద్ధి పథకం, సర్వ శిక్షా అభియాన్, జాతీయ ఆర్యోగ మిషన్ పథకాల వంటి కీలక రంగాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి 5 శాతం, 8శాతం, 3శాతం నిధులు తగ్గాయని అన్సారీ తెలిపారు.



సచివాలయ సెక్యూరిటీ గార్డుల కోసం నూతనంగా నిర్మిస్తున్న భవనం




# అందుబాటులో కెనాన్ ఇ.ఒ.ఎస్.5డి మార్క్ కెమెరా

**రాజధాని (హైదరాబాద్) :** ప్రముఖ కెమెరాలు, వీడియో కెమెరాల తయారీ సంస్థ అయిన కెనాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇఒఎస్5డి మార్క్ ఫోర్ కెమెరాను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ప్రొఫెషనల్ ఫోటో గ్రాఫర్లు, ఫిల్మ్‌మేకర్లు స్టిల్స్ తీసుకునేందుకు, ఫుల్‌ఫ్రేమ్ తీసుకునేందుకు ఈ కెమెరా ఎంతో ఉపయోగపడుతుంది. వీడియో ఫార్మెట్స్‌లో స్టిల్స్‌ను తీసుకోవచ్చు. అత్యధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో దీనిని రూపొందించారు. 30.4 మెగాపిక్సెల్ ఫుల్ ఫ్రేం హైసెన్సిటివిటి సెన్సార్, డ్యుయల్ పిక్సెల్ సిఎంఒస్ ఎఎఫ్‌తో ఈ కెమెరాను అత్యద్భుతంగా మలిచారు. కెనాన్ సంస్థ రూపొందించిన డిఎస్ఎల్ఆర్ సెగ్మెంట్ కెమెరాలు ఇప్పటికే 50 శాతం మార్కెట్ షేర్‌ను ఆక్రమించాయి. తాజాగా విడుదల చేసిన ఫైడి మార్క్‌ఫోర్ కెమెరాతో 4కె వీడియో రికార్డింగ్‌తో షూటింగ్ చేయవచ్చు. ఇంటర్ చార్జబుల్ లెన్స్, డిజిటల్ కెమెరాలు కెనాన్ ద్వారా ఇప్పటికే మార్కెట్లోకి ప్రవేశించాయి. హైక్వాలిటీ ఇమేజ్‌ను అందిస్తాయి. ఐఎస్ఒ స్పీడ్ 100 నుంచి 32 వేలు, దీనిని లక్షా 2400 లకు విస్తరించ్చునని సంస్థ తెలిపింది.

# పోలీస్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

**రాజధాని ప్రతినిధి ;(విజయవాడ) :** పోలీస్‌శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్స్ తదితర ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు కాపు కార్పొరేషన్ త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ఆసంస్థ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ చెప్పారు. తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. అమరేందర్‌తో కలిసి మాట్లాడారు. కాపు, బలిజ, ఒంటరి, తెలగల అభివృద్ధి కోసం కాపు కార్పొరేషన్ ఇతోధికంగా పనిచేస్తోందన్నారు. కాపులకు ఇప్పటి వరకు దాదాపు రు.558 కోట్లతో 50 వేల మందికి పైగా బ్యాంకు రుణాలు అందించామని తెలిపారు.

ప్రభుత్వం త్వరలో పోలీసు రిక్రూట్‌మెంట్ చేపట్టనుందని, అందులో కాపు, ఉప కులాల యువతకు శిక్షణ అందించేందుకు ఉత్తమమైన సంస్థలను ఇప్పటికే గుర్తించామన్నారు. ఆయా సంస్థలలో శిక్షణ అందించేందుకు అర్హత గల యువత నుండి దరఖాస్తులు కోరుతామని, మరో 10 రోజుల్లో నోటిఫికేషన్ జారి చేస్తామన్నారు. గ్రూపు -1, గ్రూపు-2 లకు నోటిఫికేషన్ ఇచ్చి ఉచితంగా ఉత్తమ శిక్షణను అందిస్తామన్నారు. ఈ సంవత్సరం సివిల్స్ కోసం 500 మందిని ఎంపిక చేసిన ప్రముఖ సంస్థలకు పంపించామన్నారు. మంజు నాథ్ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్ల విధివిధానాలను వెల్లడిస్తామని తెలిపారు.

## 6 నుంచి రాహుల్ 'యూపీ మహాయాత్ర'



**న్యూఢిల్లీ :** వచ్చే ఏడాది కీలక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ప్రజలకు చేరువయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ సన్నద్ధమవుతున్నారు. సెప్టెంబర్ 6 నుంచి ఉత్తరప్రదేశ్‌లోని దియోరా నుంచి ఢిల్లీకి 'మహాయాత్ర' నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 233కుపైగా నియోజక వర్గాల్లో ఆయన ప్రయాణించనున్నారు. సుమారు నెల రోజుల్లో 2.500 కిలో మీటర్ల మేర యూపీలోని 36 జిల్లాల్లో కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పర్యటిస్తారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గులామ్ నబీ అజాద్ రాహుల్ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈనెల మొదట్లో సోనియాగాంధీ రోడ్ షో విజయవంతం తర్వాత మహాయాత్ర కార్యక్రమ నిర్వహణకు నిర్ణయించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వేరువేరు జిల్లాల్లో పార్టీ రాష్ట్ర నాయకులు రెండు యాత్రలు నిర్వహిస్తున్నారు. అజాద్ మాట్లాడుతూ మహాయాత్రలో భారీ బహిరంగ సభనిర్వహణ ఆలోచన ఏదీ లేదని, పట్టణాల్లో రోడ్ షోలతోపాటు చిన్న ర్యాలీలనుద్దేశించి రాహుల్ ప్రసంగిస్తారని చెప్పారు. ఈ యాత్రలో భాగంగా అయోధ్యను సందర్శిస్తారా అన్న ప్రశ్నకు, అజాద్ నేరుగా సమాధానం ఇవ్వకుండా, రాహుల్ ఏయే ప్రాంతాలు సందర్శిస్తారనే విషయాలను వెల్లడించి ఎటువంటి వివాదాలు సృష్టించబోమన్నారు. యువతను, మహిళలను ఆయన కలుసుకుని వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చిస్తారని వివరించారు.

## కేరళ ప్రభుత్వ కార్యక్రమాల్లో దేశభక్తి గేయాలు



**తిరువనంతపురం :** ప్రభుత్వ పాఠశాల కార్యక్రమాల్లో భక్తిగీతాలాపనులు, జ్యోతి ప్రజ్వలనకు బదులుగా దేశభక్తి గీతాలు ఆలపించాలని కేరళ పబ్లిక్ వర్క్స్ మంత్రి జి సుధాకరన్ తెలిపారు. భారత రాజ్యాంగానికి మతం, కులం లేనందు వల్ల భక్తి గీతాలను నిషేధించాలని (నమక్కు జాతీయల్ల) 'ఏకులానికి ప్రాతినిధ్యం వహించం' కార్యక్రమంలో ఆయన వెల్లడించారు. పాఠశాల కార్యక్రమంలో ఒక బాలిక సరస్వతీ దేవి ప్రార్థన చేసిన సందర్భంగా ఆయన ఈ విషయం పేర్కొన్నారు.

## సచివాలయంలో విద్యాశాఖ కార్యాలయం ప్రారంభం



**రాజధాని ప్రతినిధి - తుళ్ళూరు :** వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో 4వ నెంబర్ బ్లాక్‌లోని మొదటి ఫ్లోర్‌లో విద్యాశాఖ కార్యాలయాన్ని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రానికి జాతీయ విశ్వవిద్యాలయాలు రావడం శుభసూచకమన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి అన్ని పరీక్షల వివరాలను ఆన్‌లైన్‌లోనే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇక నుంచి ప్రతి విద్యార్థులు మొక్కలు నాటాలని సూచించారు. రాష్ట్రాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దు తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ అవంతి శ్రీనివాసరావు, పాతూరి నాగభూషణం, దామినేని శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బెజవాడ నరేంద్ర బాబు, ఎంపీపీ వడ్లమూడి పద్మలత నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు నిలయం

### తేలప్రోలు జిల్లా పరిషత్తు పాఠశాలకు ప్రశంసలు



**మోదుగు భాను సుందరకుమార్, రాజధానివార్తల ప్రతినిధి, తేలప్రోలు :** ఉత్తమ విలువలు, క్రమశిక్షణ, అత్యుత్తమ ప్రమాణాలతో విద్యను అందిస్తున్న తేలప్రోలు జిల్లా పరిషత్తు పాఠశాల అత్యున్నత వసతులు కల్పిస్తే ఇక్కడి విద్యార్థులు కూడా విద్యారంగంలో దూసుకు పోతారని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. వారు తమ మనోభావాలను రాజధాని వార్తలు ప్రతినిధి సమక్షంలో వెల్లడించారు. తేలప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1951 నుంచి 69 వరకు ఎస్ఎస్ఎల్‌సీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గాలిగోపురం వద్ద కళ్యాణమండపంలో పూర్వ విద్యార్థి విఠల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ మాట్లాడుతూ ఎనిమిది పదుల వయస్సులో చిన్న పిల్లల్లా నాటి రోజులను గుర్తు చేసుకుంటున్న వారంతా అదృష్టవంతులని చెప్పారు. అప్పటి విద్యార్థులు ఇప్పుడు మనుమలు, మనుమరాళ్ళతో రావడం సంతోషకరంగా ఉందన్నారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు పాఠశాల అభివృద్ధి, స్నేహ సంబంధాలు కొనసాగించేందుకు దోహద పడుతున్నాయన్నారు. నంతరం పూర్వ విద్యార్థి, రాజ్యసభ సభ్యుడు కె.వి.పి. రామ చంద్రరావును సత్కరించారు. గన్నవరం ఎమ్మెల్యే వంశీ, ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వ రరావు, తేలప్రోలు, సీతారామపురం (ఎ) సర్పంచ్‌లు భీమవరపు హరిణికుమారి పాల్గొన్నారు.

**పాఠశాల అభివృద్ధికి కృషి : కేవీపీ**

పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు తోడ్పాటునందిస్తానని రాజ్యసభ సభ్యుడు కె.వి.పి. రామచంద్రరావు అన్నారు. క్రీడా మైదానం, బాలికలకు మరుగుదొడ్లు, ప్రహరీ నిర్మాణానికి జడ్పీ నిధులు చాలకుంటే తన స్వీయ నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలోనే పోలవరం నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. వేలాది ఎకరాలు సస్యశామల మవుతున్న పరిస్థితులు వైఎస్ పుణ్యమేనన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ ఉత్తర్వులు విడుదల

### - ఎస్టీయూ డిమాండ్

**రాజధాని ప్రతినిధి- విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం (డీఏ) పెంపుదల చేస్తూ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయే కల్లాం జీవో నెంబరు 172ను విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపాధ్యా సంఘం (ఎస్టీయూ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కత్తి నరసింహారెడ్డి, సీహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు తెలిపారు. ఉపాధ్యాయులు జూలై 2015 నాటికి పొందుతున్న 12.052 శాతం డీఏను 15.196 శాతానికి పెంపుదల చేసినట్లు వారు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పెరిగిన డీఏను జూలై 2015 నుండి జూలై 2016 వరకూ (13నెలలు) బకాయిలను పీఎఫ్‌లో జమ చేస్తారన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు మాత్రం 90 శాతం నగదుగా చెల్లించి మిగిలిన 10 శాతాన్ని సీపీఎస్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. డిసెంబరు 2016 నాటికి ముందు పదవీ విరమణ చేసేవారికి జూలై 2015 నుండి నగదు చెల్లిస్తారని తెలిపారు. కాగా పింఛనుదారుల డీఆర్ ఉత్తర్వులు విడుదలవుతాయన్నారు.

**19 సీపీఎస్ రద్దుకై చలో ఢిల్లీ..**

కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్) రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సెప్టెంబరు 19న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎస్టీయూ నేతలు తెలిపారు. సీపీఎస్ రద్దుకై రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యోగుల నుండి సేకరించిన లక్ష వినతి పత్రాలతో జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్ష చేపడతామన్నారు. అలాగే ఈ పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సమర్పిస్తామన్నారు. ఉద్యమం ద్వారా అనేక సమస్యలు పరిష్కరించుకున్నామని, పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించే వరకూ ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు.

# కిక్కిరిసిన బెజవాడ

- పెరుగుతున్న నగరం
- మౌలిక సదుపాయాలు ఘోరం
- ప్రపంచ నగరాల్లో మనది మూడవస్థానం
- ఐదేళ్లలో పెరిగిన జనసాంద్రత
- తరచూ జామ్ అవుతున్న ట్రాఫిక్



**రాజధాని స్పెషల్ కరస్పాండెంట్ :** రోజు రోజుకీ జనాభా ఊహించని స్థాయిలో పెరిగిపోతూనే ఉంది. జనాభా పెరుగుదల లెక్కకు మిక్కిలి సమస్యను సృష్టిస్తూనే ఉంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఉత్పత్తులను, సౌకర్యాలను ప్రజలకు అందించలేని స్థాయికి ఆయా ప్రభుత్వాలు చేరుకున్నాయి. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలన్న సామాజిక వ్యవస్థలు లేకపోవడం ఒక పెద్ద లోపమైతే, జనాభా పెరుగుదల వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన లేకపోవడం మరింత లోపం. 2050 నాటికి దాదాపు వెయ్యి కోట్లకు జనాభా చేరనున్నదని తాజాగా పాపులేషన్ రిఫరెన్స్ బ్యూరో తెలియజేసింది. ప్రపంచంలోని అన్ని దేశాలలోను ప్రత్యేకించి ఆసియాలో జనాభా పెరుగుదల ఆందోళన కలిగిస్తుంది. 2050 నాటికి 990 కోట్లకు ప్రపంచ జనాభా చేరుతుందని బ్యూరో తెలియజేసింది. 2053 నాటికి వెయ్యి కోట్లు అవుతుందని అది అంచనా వేసింది. సంతాన సాఫల్యత రేటు ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్నప్పటికీ జనాభా పెరుగుతూనే ఉందని బ్యూరో సీఈఓ జఫ్రీ జోర్డాన్ నివేదిక విడుదల చేస్తూ తెలిపారు. కొత్తగా విజయవాడ నగరంలో జనాభా సాంద్రత ఊహించని స్థాయిలో పెరిగిపోతోంది. అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన తర్వాత విజయవాడ జనాభా రోజురోజుకూ పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా నగరాల జనాభా సాంద్రతకు సంబంధించిన వివరాలను ఇటీవల 'డెమెగ్రఫియా వరల్డ్ అర్బన్ ఏరియాస్ డాటా' విడుదల చేసింది. దీని ప్రకారం, అత్యధిక జనసాంద్రత ఉన్న ప్రపంచ నగరాల్లో విజయవాడది మూడవస్థానం నగరంలో ప్రతి చ.కి.మీ.కు 31,200 మంది జనాభా నివసిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 1,022 నగరాలో జనసాంద్రతను అంచనావేసి ఈ సమాచారాన్ని విడుదల చేశారు. విజయవాడలో 2015లో చ.కి.మీ.కు 30,100 మంది నివసిస్తుండగా, 2014లో 27,900 మంది ఉన్నారు. ఈ విధంగా జనాభా విజయవాడలో పెరిగిపోతూ ఉంటే నగరం తట్టుకోగలదా అన్న పెద్ద ప్రశ్న నిపుణుల ముందు ఉంది. ఇప్పుడెదుర్కొంటున్న సమస్యలకు తోడు జనాభా పెరుగుదల మరిన్ని సమస్యలను సృష్టిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పట్టణ ప్రణాళికా, డిజైనింగ్ నిపుణుల ప్రకారం, విజయవాడ నగరం ఇప్పటికే పౌరులకు అందించవలసిన మౌలిక సదుపాయాల విషయంలో పెనుసవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రజా రవాణా, ఆరోగ్య సదుపాయాలు, మంచి నీటి సరఫరా, మురుగు కాల్వల నిర్వహణ, ఇంకా అనేక ప్రజా అవసరాలను పాలకులు సమకూర్చవలసి ఉంటుంది. అయితే విజయవాడ నగరంలో ఈ సదుపాయాలను ఇప్పుడున్న జనాభాకే సక్రమంగా సమకూర్చలేని పరిస్థితి ఉంది. రహదారులు జనాభాతో కిటకిటలాడుతున్నాయి. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటోంది. ఒక్కొక్కసారి గంటల తరబడి ఆయా మార్గాలలో ట్రాఫిక్‌ను నియంత్రించలేక పోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై తిరుగుతున్న వాహనాలు ఇకపై ఎంతమాత్రం భరించలేని స్థితికి చేరుకొంటాయని నిపుణులు భావిస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న ప్రైవేటు వాహనాలు మరిన్ని సమస్యలను సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నగరానికి మాస్టర్ ప్లానుని రూపొందించి అమలుచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. రవాణా వ్యవస్థను మరింత మెరుగ్గా తీర్చిదిద్దవలసిన అవసరం ఉంది.

నగరంలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరుకునేందుకు అనేక మార్గాలలో అనుసంధాన రవాణా వాహనాలు లేవు. దీనివల్ల ప్రజలు ఎక్కువగా వ్యక్తిగత వాహనాలను ఉపయోగిస్తున్నారని, కొంతమంది అంచనా వేశారు. రహదారుల నెట్‌వర్క్ ఇప్పటికే పూర్తిస్థాయికి చేరుకుంది. వైద్యచికిత్సలను అందించే నైపుణ్యం గల వైద్యశాలలు మరింతగా పెరగవలసిన అవసరం ఉంది. మౌలిక సదుపాయాలు విస్తరించకపోవడం మున్సిపల్ కార్పొరేషన్ ప్రణాళిక లోపం వల్లనే అని పలువురు వాదిస్తున్నారు. జరిమానాలు కట్టించుకొని అక్రమ కట్టడాలకు అధికారులు అనుమతించడం మూలంగా చిన్న చిన్న మార్గాలలో రవాణా మరింత ఇబ్బందికరంగా తయారవుతోంది. రోడ్లను విస్తరించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వాహనాలు పెరుగుతున్నా, పాత రోడ్లే ఉంటున్నాయి. నగరానికి ఒకవైపు కృష్ణానది, మరోవైపు కొండ ఉండటం కూడా నగర విస్తరణకి ఇబ్బందులు కలుగుతున్నాయి. విశాలమైన బహిరంగ ప్రదేశాలు నగరంలో లేవు. ఫలితంగా జనసాంద్రత పెరుగుతోంది. నగరం విస్తరించడానికి అవసరమైన విశాల ప్రాంతాలు లేకపోతే మున్నుందు తీవ్రమైన కష్టాలకు లోనవుతుంది. ప్రణాళికలను రూపొందించుకోవసిన అవసరం ఉంది. జనసాంద్రత పెరుగుదల ఆరోగ్య సమస్యలను అధికంగా సృష్టిస్తోంది. గుంటూరు, కర్నూలు, నెల్లూరు నగరాలలోనూ జనసాంద్రత అధికంగానే ఉంది. గుంటూరు 24వ స్థానంలో ఉండగా (చ.కి.మీ.కు 21,100) కర్నూలు 43వ స్థానంలో (చ.కి.మీ.కు 18, 500) నెల్లూరు 75వ స్థానంలో (చ.కి.మీ.కు 15,800) స్థానంలో ఉన్నాయి. హైదరాబాద్ మహానగరం అయినప్పటికీ అక్కడ జనసాంద్రంత చ.కి. మీ.కు 6,300 మాత్రమే ఉంది.

# ఇకపై పోస్టాఫీసులన్నీ బ్యాంకులే...



**రాజధాని :** మచిలీపట్నం దేశంలోనే అతిపెద్ద వాణిజ్య బ్యాకింగ్ వ్యవస్థగా పోస్టాఫీసులను ఏర్పాటు చేయాలన్న దిశగా కేంద్ర ప్రభుత్వం నిరణయించింది. ఈ మేరకు రిజర్వ్‌బ్యాంక్ అనుమతి కూడా పొందింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే సంవత్సరం ఏప్రిల్ లోపల మూడు నగరాల్లో ప్రారంభించడానికి కేంద్రం చర్యలు తీసుకొనున్నది. దశల వారీగా ఈ బ్యాంకింగ్ వ్యవస్థను గ్రామాల్లో కూడా విస్తరించి రైతులకు, సామాన్య ప్రజలక్కూడా అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అదే జరిగితే దేశంలో ఉన్న అన్ని బ్యాంకులు కంటే అతిపెద్ద బ్యాంక్‌గా పోస్టాఫీసులు రూపుదిద్దుకుంటాయి.

**పల్లెల్లో ఇబ్బందులు :** ఇప్పటికే దేశంలో వేలాది గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకుల లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పోస్టాఫీసులు ఉన్న గ్రామాల్లో డబ్బుదాచుకోవడానికి పనికొస్తున్నాయి.మినహా రైతులకు, ప్రజలకు ఏ రకంగానూ ఉపయోగపడటంలేదు. వాటిని దృష్టిలో పెట్టుకుని పోస్టాఫీసులకు కమర్షియల్ బ్యాంకులుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు.ఇవి రైతులకు వ్యవసాయ రుణాలు కల్పించడంతో పాటు బంగారం తాకట్టు పెట్టుకుని అప్పులివ్వడం, ఇళ్ళు, పొలం దస్తావేజులు తాకట్టు పెట్టుకుని రుణాలివ్వడం తదితర సదుపాయాలను పోస్టాఫీసుల ద్వారా అవకాశం కల్పిస్తే ప్రజలు ఎన్నో విధాలుగా లబ్ధిపొందుతారు. దేశంలోని అన్ని పోస్టాఫీసుల్లో ఈ తరహాను ప్రవేశపెట్టాలని గతంలోనే సోనియాగాంధీ, మన్‌మోహన్‌సింగ్‌లు ప్రయత్నం చేశారు.అయితే అమలు జరపడంలో సాధ్యపడలేదు.

**ఆన్ లైన్‌లాంటి సౌకర్యం :** ఇప్పుడు ప్రధాన మంత్రి మోదీ ఆ ప్రయత్నాన్ని పూర్తిగా సక్సెస్ చేయాలన్న పట్టుదలతో ఉన్నారు.ఇప్పటికే పోస్టాఫీసుల ద్వారా ప్రజలకు పలు రకాల సేవలను కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్‌ను ప్రవేశపెట్టింది.దీని ద్వారా పోస్టాఫీసుల్లో ఎక్కడ నుంచైనా సొమ్ము తీసుకొవచ్చు.

ఒక రకంగా ఇది ఆన్‌లైన్‌లాంటిది. అయితే పోస్టాఫీసుల్లో కచ్చితంగా ఖాతా ఉండాలి. అటువంటి వారికే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఇలా పోస్టాఫీసుల్లో ఖాతా ఉన్నవారు ఆన్‌లైన్ ద్వారా డిపాజిట్, విత్‌డ్రాయిల్ చేసుకోవచ్చు.

**సుకన్య సమృద్ధి యోజన పథకం :** కేంద్ర ప్రభుత్వం బాలికల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజనఖాతా పథకాన్ని ప్రవేశపెట్టి మహిళల అభిమానాన్ని చూరగొన్నది.పదేళ్లలోపు బాలికలకు ఇది వర్తిస్తుంది. బాలికల తల్లిదండులు ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయలు చొప్పున 14 సంవత్సరాల పాటు సుకన్య సమృద్ధి ఖాతాలో పోస్టాఫీసులో డబ్బు కడితే 9.1 శాతం చక్రవడ్డీతో వారికి తిరిగి చెల్లిస్తాయి.సంవత్సరానికి వెయ్యి రూపాయలు కట్టలేనివారు తమ స్తోమతను బట్టి ఎంతయినా కట్టుకోవచ్చు. ఇప్పుడిప్పుడే మహిళలు ఈ పథకం పట్ల అవగాహన కలిగి తమ ఆడపిల్లల భవిష్యత్తు కోసం పోస్టాఫీసుల్లో పొదుపు చేసుకుంటున్నారు.కేంద్ర ప్రభుత్వం మరికొన్ని పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు చేరువ కావాలని ప్రయత్నాలు చేస్తోంది. అయితే కేంద్రప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న పథకాల వివరాలు ప్రజలకు అంతగా తెలియడంలేదు. ప్రత్యేక ప్రచారం చేయించగలిగితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతోంది.

# క్రీడల్ని ప్రోత్సహించండి...!

### - సీఎంకు ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి లేఖ

**రాజధాని వార్తలు డెస్క్ :** క్రీడల్ని బతికించి, క్రీడాకారులను ప్రోత్సహించాలని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి కేపీరావు కోరారు. క్రీడల అభివృద్ధికి పలు సూచనలు చేస్తూ సీఎంకు కేపీరావు లేఖరాశారు. ఆ లేఖలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. 2000లోనే అప్పటి సీఎంగా చంద్రబాబు నాయుడు క్రీడావిధానాన్ని ప్రకటించగా...దురదృష్టవశాత్తు గత 16 ఏళ్లుగా ఈ విధానం చీకటి గదిలోనే మగ్గిపోతోందన్నారు. ఇన్నేళ్లుగా రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించి, క్రీడల అభివృద్ధికి ఏ చర్యలు చేపట్టిందో ఆరా తీయాలని, అదే విధంగా క్రీడల అభివృద్ధికి ఎలాంటి సవరణలు చేపట్టాలో నివేదిక కోరారని కేపీరావు సూచించారు. గత ఎనిమిదేళ్లుగా క్రీడాకారులకు ఎలాంటి ప్రోత్సహకం అందటం లేదు. ప్రభుత్వం జీవో జారీ చేసినా క్రీడాకారులకు ఇంటెన్సివ్‌లను చెల్లించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్ద కాలం పాటు ఇంటెన్సివ్‌లను చెల్లించటం లేదని, దీంతో క్రీడల్లో ప్రాతినిధ్యం తగ్గిపోతోందన్నారు. ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణం శాప్ పని చేయటం లేదని, లక్ష్యాలను సాధించటం, లేదని, ఈ విషయంలో ప్రభుత్వం కలుగజేసుకుని, శాప్‌ను పునర్నిర్మించే దిశగా చర్యలు చేపట్టాలని కేపీరావు విజ్ఞప్తిచేశారు. క్రీడావిధానం ఆధారంగా ఉపాధి అవకాశం, ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో చాంపియన్ టోర్నీల నిర్వహిణకు క్రీడాసంఘాలకు ఆర్థికంగా సాయం చేయాలని కోరారు. ఫలితాల సాధన ఆధారంగా పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లను సత్కరించాలని కోరారు. క్రీడ విద్యను విధిగా అమలు చేయాలని 2012లో ప్రభుత్వం జీవో 63ను జారీ చేసింది. ఇంత వరకూ ఈ జీవోను అమలు చేయటం లేదు. కొన్ని మార్పులు చేస్తూ ఈ జీవోలు అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సీఎంను కోరారు. ప్రాథమిక విద్యలో పీఈటీలకు ప్రోత్సహకాలు ఇవ్వాలని సూచించారు. ఎన్ఐఎస్ అర్హతగల పీఈటీలను గుర్తించి... కోచ్‌లుగా వినియోగించుకోవాలని కోరారు. సర్వశక్తి అభియాన్ నిధుల్లో 10 శాతం క్రీడలకు కేటాయించాలని విన్నవించారు. పదమూడు జిల్లాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడల మౌలిక సదుపాయాలను కల్పించాలని 2015లో ఓ ప్రతిపాదన చేశామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, ఆస్ట్రోటర్ఫ్ హాకీ, ఫుట్‌బాల్, స్విమింగ్ పూల్, షాపింగ్‌మాల్స్, ఫుడ్ కోర్టులు, బడ్జెటరీ హోటల్స్‌తో ఇండోర్ స్టేడియంలను ఏర్పాటు చేసి... ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంలో మౌలిక సదుపాయాలను కల్పిస్తే మంచిదని వివరించారు. సీఎంగా మీరు స్పందించి, ప్రతిపాదనలు అమలు చేయాలని ఆదేశించినా.. క్రీడాప్రాధికార సంస్థ కనీసం స్పందించలేదని, ఇప్పటికైనా మరోసారి ఈ విషయంపై దృష్టి సారించాలని కేపీరావు కోరారు. క్రీడ విద్యను ప్రోత్సహించే విషయంలో కార్పొరేట్ రంగం బాధ్యత తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడలకు మూడు శాతం ఎక్సైజ్ డ్యూటీ చెల్లించే విధంగా ఆదాయపన్ను శాఖను ఆదేశించాలని అభ్యర్థించారు.

అంతర్జాతీయ స్థాయిలో ఏపీకి మంచి గుర్తిపు తీసుకురావాలంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయి టోర్నీలను నిర్వహించాలని కోరారు. క్రీడాపాలసీని నిర్ణయించేందుకు క్రీడావర్గాలతో సమావేశం ఏర్పాటు చేసి, సూచనలు, సవరణలను స్వీకరించాలని కోరారు.

క్రీడలు, విద్యను ఒకే మంత్రిత్వ శాఖలోకి తీసుకురావాలని కోరారు. వివిధ క్రీడాపోటీల్లో పాల్గొనే విధంగా కార్పొరేట్, డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలను ఆదేశించాలని కోరారు. జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలను సాధించిన క్రీడాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని కేపీరావు తన లేఖలో కోరారు.

# 2020 నాటికి 'మెట్రో'

- డీఎంఆర్‌సీతో ఏఎంఆర్‌సీ ఒప్పందం
- రుణ మంజూరులో 'జైకా' జాప్యం
- మళ్లీ తాజాగా టెండర్ల ఆహ్వానం



**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** విజయవాడ నగరంలో 2020 నాటికి మెట్రో రైళ్లు పరుగులు తీయనున్నాయి. ఇందుకు సంబంధించిన ఒప్పందాన్ని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ)తో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ప్రకారం డీఎంఆర్‌సీ నాలుగేళ్ల కాల వ్యవధిలో విజయవాడలో నిర్దేశించిన రెండు కారిడార్లలో మెట్రో రైలు మార్గాలను నిర్మించి, రైళ్ల నిర్వహణ బాధ్యతలను ఏఎంఆర్‌సీకి అప్పగించాల్సి ఉంటుంది. మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి రెండు కారిడార్లలో రైలు మార్గాలను నిర్మించనున్నాయి. రెండవ కారిడార్‌గా వ్యవహరించే నిడమానూరు పండిట్ నెహ్రూ బస్టేషన్ మార్గంలో తొలిదశలో కొంత మార్గాన్ని నిర్మించేందుకు ఏడు నెలల క్రితం టెండర్లను పిలిచారు. కొన్ని సంస్థలు టెండర్లలో పాల్గొనగా వాటి నిర్మాణ సామర్థ్యం, అనుభవం, ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం కూడా జరిగింది. అయితే కొన్ని కారణాల వల్ల ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయి.ఇటీవల భూసేకరణ నిమిత్తం ప్రభుత్వం రూ.300 కోట్లను విడుదల చేయడంతో మళ్లీ కదలిక మొదలైంది. జిల్లా కలెక్టర్ బాబు ఏ ఆధ్వర్యంలో భూముల కొనుగోలు ప్రక్రియను మూడు నుండి నాలుగు నెలల్లోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. అలాగే ప్రాజెక్టు నిర్మాణ పనులకు సంబంధించి డీఎంఆర్‌సీ అధికారులతో జరిపిన చర్చలు ఫలించడంతో ఒప్పందం చేసుకున్నారు. అలాగే గతంలో నిర్వహించిన టెండర్ల సమయం ముగిసిపోవడంతో వాటిని రద్దు చేసి తాజాగా టెండర్లు పిలవాలని ఏఎంఆర్‌సీ నిర్ణయించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ప్రాజెక్టును 2020 నాటికి పూర్తిచేయాలని, అందుకు అవసరమైన సహకారాన్ని డీఎంఆర్‌సీకి అందచేస్తామని ఏపీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయంలో 20 శాతం కేంద్రం, కార్పొరేషన్ ఏజెన్సీ (జైకా) సమకూర్చేందుకు అంగీకరించింది.

కొద్ది నెలల క్రితం జైకా ప్రతినిధులు విజయవాడ వచ్చి ప్రాజెక్టుపై అధ్యయనం చేసి వెళ్లారు. అయితే నెలలైతే గడుస్తున్నాయే కానీ రుణం అందచేసే విషయమై ఏవిధమైన సమాచారం ఇవ్వకపోవడంతో ఇటీవల ఏఎంఆర్‌సీ ఎండీ ఎన్.పి రామకృష్ణారెడ్డి జైకాకు లేఖ రాశారు. అయితే తాము అందచేసే రుణంలో 30 శాతం మొత్తంతో తమ దేశంలోనే మెట్రో రైలు కోచ్‌లు, ఇతర యంత్ర సామగ్రి కొనుగోలు చేయాలనే మెలికను జైకా పెట్టింది. సాధారణంగా జపాన్‌లో నాణ్యమైన వస్తువులే తయారవుతాయి.

అయినప్పటికీ ఇంకా జాప్యం చేస్తుండడంతో జైకాతో మరిన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం కూడా ఉన్నదని భావించిన అధికారులు మళ్లీ రుణాలను అందచేసే సంస్థలపై దృష్టిని సారించారు. ప్రపంచ బ్యాంక్‌తోపాటు జర్మనీ, ఫ్రెంచ్ సంస్థలను రుణం కోసం సంప్రదించాలని నిర్ణయించారు. అలాగే గతంలో పిలిచిన టెండర్లను రద్దు చేసి తాజాగా మరోసారి టెండర్లను ఆహ్వానిస్తామని సంస్థ ఎండీ రామకృష్ణారెడ్డి తెలిపారు.

# అంధకారంలో గ్రామాలు

- 92 శాతం పల్లెలు చీకట్లోనే
- విద్యుత్‌లేనివి 18452
- విద్యుదీకరణ లక్ష్యం 2017 మార్చి



**రాజధాని డెస్క్ :** దేశవ్యాప్తంగా 18452 గ్రామాలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం తలపెట్టింది. అయితే, ఇందులో 78 శాతం గ్రామాలకు విద్యుత్ లైన్లు వేశారు. విద్యుత్‌లైన్లు వేసిన 10072 గ్రామాలలో 92 శాతం గ్రామాలకు ఇళ్లతో సహా వేటికి విద్యుత్ సరఫరా లేదు. 2016 ఆగస్టు 22 నాటికి విద్యుత్ లైన్లు వేసిన గ్రామాల జాబితాను ప్రభుత్వం ప్రకటించింది. ఆగస్టు 15-21 మధ్య కాలంలో 28 గ్రామాలు 18,452 ఉన్నట్టుగా ప్రభుత్వం గుర్తించి వాటికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని సంకల్పించింది.వారానికి 252 గ్రామాలకు కంటే రోజుకు 36 గ్రామాలకు విద్యుత్‌లైన్లు వేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. గత వారంలో ఈ లక్ష్యాన్ని చేరుకోవటంలో ప్రభుత్వం విఫలమైంది. కేవలం 28 గ్రామాలకే విద్యుత్‌లైన్లు 2017 మార్చినాటికి మొత్తం గ్రామాలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ వెబ్‌సైట్ ప్రకారం దేశంలోని అన్ని గ్రామాలకు వెయ్యి రోజులలోపు విద్యుత్ సరఫరా చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యాన్ని నిర్ధేశించారు. లక్ష్యం పూర్తికావటానికి మరో 200 రోజులు మాత్రమే మిగిలివుంది. గత నాలుగు వారాల్లో సగటున రోజుకు 34 గ్రామాలకు విద్యుత్‌లైన్లు వేశారు. ప్రస్తుతం గ్రామ విద్యుత్ అభియాన్ లేదా గ్రామ విద్యుదీకరణ ఇంజినీరు నెలవారీ లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు పర్యవేక్షణను నిర్వహిస్తున్నారు. విద్యుదీకరణకు 12 దశల కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నారు. విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాల్సిన 18452 గ్రామాలలో 12 దశల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ గ్రామాలలో మొత్తం 2,21424 మైళ్ల పొడవున విద్యుత్‌లైన్లు వేయవలసిన ఉంటుంది. ఇందులో 57 శాతం అంటే 1,22,116 మైళ్ల పొడవునా విద్యుత్‌లైన్లు నిర్మాణం పూర్తి అయింది. మొదటి నాలుగు దశల కార్యక్రమం అమలయ్యే నాటికి మొత్తం విద్యుత్ లైన్లు వేయవలసిన లక్ష్యంలో 32 శాతం పూర్తి అయింది. తుది దశ కూడా పూర్తి అయిన గ్రామాలు 8 శాతం మాత్రమే ఉన్నాయి. తుదిదశ కంటే విద్యుత్‌లైన్లు వేయటం, గ్రామంలోని ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి సరఫరా చేయటం తదితర కార్యక్రమాలన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది. కేవలం విద్యుత్‌లైన్ల మీద తీగలు వేసి అక్రమంగా విద్యుత్ వాడుకుంటేనే ఇళ్లకు విద్యుత్ సరఫరా జరుగుతోంది.

## వాక్ స్వేచ్ఛకు వర్సిటీలు, ప్రతీకలు: రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ



**నలంద(బీహార్) :** విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థలు వాక్ స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణకు కంచుకోటలుగా ఉండాలని, చర్చలను ప్రోత్సహించాలని రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆకాంక్షించారు. నలంద విశ్వ విద్యాలయం ప్రథమ స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణబ్ మాట్లాడుతూ ప్రాచీన నలంద విశ్వవిద్యాలయం 13వ శతాబ్దంలో కాలగర్భంలో కలిసిపోక మునుపు 1200 ఏళ్ల పాటు గొప్పగా విలసిల్లిందని, ఆ విశ్వవిద్యాలయం అందించిన సంస్కృతిని ప్రస్తుత నలంద వర్సిటీ అందిపుచ్చు కోవాలన్నారు. అనేక సంవత్సరాలుగా భారతదేశం ఉన్నత విద్యా సంస్థల ద్వారా స్నేహం, సహకారం, వాదన, చర్చ వంటి భావాలను పంచిందని రాష్ట్రపతి అన్నారు. భారత ప్రజల జీవన విధానంలో వాదన, చర్చ అంతర్భాగమని ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న డాక్టర్ అమర్త్యసేన్ రచించిన 'ద ఆర్గ్యుమెంటేటివ్ ఇండియా'లో పేర్కొన్నారని చెప్పారు. వాటిని ఎన్నటికీ విడిచిపెట్టలేమని తెలిపారని గుర్తు చేశారు. ఇంతటి గొప్ప విద్యాలయంలో హింస, అసూయ, ద్వేషం వంటి వాటికి ఎటువంటి తావు ఉండకూడదని ఆయన అభిలాషించారు. భిన్న భావజాలాలు, ఆలోచనలు, తత్వాలకు వేదికలుగా ఉండాలని ప్రణబ్ సూచించారు.

## వీక్లీ రౌండప్

**అంతర్జాతీయం**

– ఆగస్టు 15న ఐరాస జనరల్ అసెంబ్లీ హాలులో సంగీదర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సంగీత కచేరీ కార్యక్రమం జరిగింది. గతంలో ఎంఎస్ సుబ్బులక్ష్మి నిర్వహించారు

–శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన హ్యూమన్ క్యాపిటల్ సదస్సు–2016లో ఆగస్టు 10న బిల్డింగ్ ఏ ఫ్యూచర్ రెడీ వర్క్‌ఫోర్స్, ఇండియన్ ఎక్స్‌పీరియెన్స్ అనే అంశంపై తెలంగాణ పరిశ్రమలు,ఐటీ శాఖమంత్రి కేటీఆర్ ప్రసంగించారు.

–యాంత్రిక్స్–దేవాస్ ఒప్పందం కేసులో ఇస్రో మాజీ చైర్మన్‌మాధవన్ నాయర్‌తోపాటు పలువరిపై సీబీఐ ఆగస్టు 10న చార్జ్‌షీట్ దాఖలు చేసింది.

–ప్రపంచంలోనే అతిపెద్ద విమానం ఎయిర్ ల్యాండర్–10ఆగస్టు 17న ఇంగ్లండ్‌లోని కార్డింగ్టన్‌లో ఆకాశంలోకి ఎగిరింది.

–అంతర్జాతీయ మానవహక్కుల సంస్థ ఆమ్నెస్టీ భారత్‌లో తన ఆఫీసులను తాత్కాలికంగా మూసివేసింది.

–భారతీయ కెనడియన్ ఎంపీ బర్దీష్ చగ్గర్ కెనడా చట్టసభ హౌస్‌ఆఫ్ కామన్స్‌లో అధికార పక్షనాయకురాలి స్థానం దక్కించుకున్నాడు.

–ప్రపంచంలోని టాప్–10సంపన్న దేశాల్లో భారత్7వస్థానంలో నిలిచింది.

–ముస్లింలు హజ్‌యాత్రలో భాగంగా నిర్వహించే సైతానుపై రాళ్లు విసిరే కార్యక్రమాన్ని 12గంటలు కుదించాలని సౌదీ ప్రభుత్వ నిర్ణయించింది.

–2050నాటికి ప్రపంచజనాభా దాదాపు 980కోట్లకు చేరుతుందని పాపులేషన్ రిఫరెన్స్ బ్యూరో పేర్కొంది.

–ఇటలీలో పర్వత ప్రాంతాల్లో ఆగస్టు 24న భారీ భూకంపం సంభవించింది.

–వామపక్ష తీవ్రవాద సంస్థ కొలంబియా విప్లవ సాయుధ బలగాలతో ఆ దేశ ప్రభుత్వం శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

**జాతీయం**

–సాంకేతిక రంగంలోని అత్యుత్తమ 100మంది సంపన్న జాబితాలో మన దేశానికి చెందిన ఇద్దరికి స్థానం దక్కింది. ప్రస్తుత ఏడాదికి ఫోర్బ్స్ రూపొందించిన ఈ జాబితాలో ఇద్దరికి స్థానం దక్కింది. ఈ జాబితాలో విప్రో చైర్మన్ అజీమ్ ప్రేమ్‌జీ, హెచ్‌సిఎల్ సహ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్‌కు చోటుదక్కింది.

–గోదావరిపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడు బ్యారేజీల నిర్ణయానికి మార్గం సముగమం చేసాలా తెలంగాణ,మహారాష్ట్ర మధ్య 2016 ఆగస్టు 23న ముంబైలో తుది ఒప్పందం కుదిరింది.

–వాతావరణంలోకి ఆక్సిజన్‌ను వాడుకుంటూ పయనించే ఎయిర్‌బ్రీతింగ్ రాకెట్‌నుఆదివారం ఉదయం విజయవంతంగా ప్రయోగించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెహికల్ ప్రయోగం భవిష్యత్ రాకెట్ ప్రయోగాలలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది.



–బహిరంగ మలవిసర్జనను రూపుమాపిన తొలి రాష్ట్రంగా కేరళ అవరించనుంది.

–జైపూర్‌లో రెండు రోజులపాటు జరిగిన బ్రిక్స్ దేశాల మహిళా పార్లమెంటేరియన్ల సదస్సు ఆగస్టు 21న ముగిసింది.

–మయన్మార్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వ ఏర్పడిన తర్వాత కేంద్ర విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ ఆగస్టు 22న ఆదేశంలో పర్యటించారు.

–ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడిగా జిమ్ యాంగ్‌కిమ్ రెండోసారి ఆగస్టున 24న ఎంపికయ్యారు.

–తమిళ సినీ నటుడు రజినీకాంత్ కుమార్తె, దర్శకురాలు ఐశ్వర్య ధనుష్ ఐరాస మహిళా విభాగం ప్రచారకర్తగా ఎంపికయ్యారు.

**అవార్డులు**

–ప్రఖ్యాత స్వామి నారాయణ్ సంస్థ ఆధ్యాత్మిక గురు ప్రముఖ్‌స్వామి 2016 ఆగస్టు 13న అహ్మదాబాద్‌లో మరణించారు.

–విశ్వనటుడు కమల్‌హాసన్ సినీరంగానికి అందించిన అసాధారణ సేవలకు గుర్తింపుగా ఫ్రాన్స్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్ఠాత్మక 'చెవాలియర్ డి ఎల్‌ఆర్డర్ ఆర్ట్స్ ఎట్ లెటర్స్ పురస్కారాన్ని ప్రకటించింది.

–సినీ రంగానికి కమల్ అందించని అసాధారణ సేవలకుగుర్తింపుగా ఫ్రాన్స్ ప్రభుత్వం ఆయనకు ప్రతిష్టాత్మక 'బెవాలియర్ డి ఎల్ ఆర్డర్ ఆర్ట్స్ ఎట్ లెటర్స్' పురస్కారాన్ని ప్రకటించింది.

–సిఎస్ఐఆర్ ఐఐసీటీ సంచాలకుడు డాక్టర్ శ్రీహరి చంద్రశేఖర్ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపికయ్యారు. బోటన్ లసింథసిస్ ఆఫ్ కాంప్లెక్స్ నేచరురల్ ప్రోడక్ట్స్ ఐడెంటిఫికేషన్ అంశంపై శేఖర్ చేసిన పరిశోధనకు గుర్తింపుగా తమిళనాడుకు శస్త్ర విశ్వవిద్యాలయం ఈ పురస్కారాన్ని అందిస్తోంది.

–ప్రముఖ డోగ్రీ రచయిత్రి పద్మా సచ్‌దేవ్‌కుప్రతిష్టాత్మక సరస్వతీ సమ్మాన్‌ను ఆగస్టు 29నఢిల్లీలో ప్రదానం చేశారు.

**నియామకం**

–అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యురాలిగా రిలయెన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ ఎన్నికయ్యారు.

–సామాజిక సామరస్యం, శాంతి వ్యాప్తికి కృషి చేసినందుకు గాయని శుభ ముద్గల్‌కు 23వ రాజీవ్ జాతీయ సద్భావన పురస్కారాన్ని ఆగస్టు 5న ప్రకటించారు.

–భారత సముద్రతీర రక్షణ దళం అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా తెలుగు వ్యక్తి వీఎస్ఆర్ మూర్తి ఆగస్టు 18న బాధ్యతలు స్వీకరించారు.

–మణిపూర్ గవర్నర్‌గా కేంద్రమాజీ మంత్రి నజ్మా హెప్తుల్లా పంజాబ్ గవర్నర్‌గా రాజ్యసభ మాజీ సభ్యుడ వీపీ సింగ్ బద్నోర్, అసోం గవర్నర్‌గా ది హితవాద దినపత్రిక ఎండీ బన్వారీలాల్ పురోహిత్‌ను నియమించారు. ఢిల్లీ బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే,ప్రొఫెసర్ జగదీష్ ముఖి అండమాన్ నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎంపికయ్యారు.

**క్రీడలు**

–పురుషుల 400మీ ఫైనల్స్‌లో దక్షిణాఫ్రికా చెందిన వాన్ నిక్కర్ 43.03 సెకన్లలో గమ్యాన్ని చేరుకుని స్వర్ణం సాధించాడు.

–బ్రిటన్ టెన్నిస్ స్టార్ ఆండీ ముర్రే సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.

–ఆరు ఒలింపిక్స్ క్రీడల్లో పతాకలు నెగ్గి అమెరికా మహిళా షూటర్ కింబర్లీ సుసాన్ రోడ్ కొత్త చరిత్ర సృష్టించింది.

–అమెరికా స్టార్ స్విమ్మర్ మైకేల్ ఫెల్ప్స్ఒలింపిక్స్ చరిత్రలో అనితర సాధ్యమైన రికార్డులతో ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచారు.

–బార్బరా స్రికోవా చెక్ రిపబ్లిక్‌తో కలిసి సానియా మీర్జా సిన్సినాటి ఓపెన్ మహిళల డబుల్స్ టైటిల్‌ను సాధించింది.

–పూసర్ల వెంటక సింధు (బ్యాడ్మిటన్),సాక్షి మాలిక్ (రెజ్లింగ్), దీపా కర్మాకర్(జిమ్నాస్టిక్స్), జీతూ రాయ్ (షూటింగ్) రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న అవార్డు అందించారు.

–ఒలింపిక్స్ ఫుట్‌బాల్‌లో తొలిసారి బ్రెజిల్ విజేతగా నిలిచింది.

–16రోజులపాటు బ్రెజిల్‌లోని రియోడిజెనిరోలో నిర్వహించని 31వ ఒలింపిక్స్ 2016 ఆగస్టు 22న ముగిశాయి.

–ఫార్ములావన్ డ్రైవర్ నికో రోస్బర్గ్ తొలిసారి బెల్జియం గ్రాండ్ ప్రి టైటిల్‌ను గెలుచుకున్నారు.

**సైన్స్**

–తుపాన్లు,ఇతర తీవ్రస్థాయి వాతావరణ పరిస్థితులపై ముందస్తు సమాచారాన్ని అందించే సీ బ్యాండ్ పోలరీమెట్రిక్ డాప్లర వాతావరణ రాడార్‌ను ఇస్రో చైర్మన్ ఎఎస్,కిరణ్‌కుమార్ ఆగస్టు 4న తిరువనంతపురంలోని పీఎస్ఎస్‌సీలో ప్రారంభించారు.

–అమెరికా అంతరిక్ష సంస్థ నాసాకు చెందిన కెప్లర్ వ్యోమనౌక భూమిని పోలిన,నివాస యోగ్య పరిస్థిఉతులన్న 20గ్రహాలను గుర్తించినట్లు శాస్త్రవేత్తలు ఆగస్టు 3న తెలిపారు.

–స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన జలాంతర్గామి విధ్వంసక నౌకా ప్రయోగ హెవీ వెయిట్ టార్పెడో 'వరుణాస్త్ర' ను రక్షణశాఖ మవంరంతి మనోహర్ పారికర్ 2016 జూన్ 29న రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నుంచి భారత నావికాదళంలోకి ప్రవేశపెట్టారు.

–సుమారు 1.25 టన్ను బరువుండే 'వరుణాస్త్ర'కు తంటకు 40 నాటికల్ మైళ్ల వేగంతో, 250 కిలోల పేలుడు పదార్థాలు మోసుకువెళ్లే సామర్థ్యం ఉంది.

–భారత్,రష్యాలు సంయుక్తంగా తమిళనాడులోని కూడంకుళంలో నిర్మించిన ప్రతిష్టాత్మక కూడంకుళం అణువిద్యుత్ కేంద్రంలోని మొదటి యూనిట్‌ను ప్రధాని నరేంద్రమోడీ,రష్యాఅధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్,తమిళనాడు సిఎం జయలలిత సంయుక్తంగా ఆగస్టు 10న జాతికి అంకితం చేసారు.

–ఇస్రో స్క్రామ్‌జెట్ రాకెట్ ఇంజిన్ సామర్థ్యాన్ని ఆగస్టు 28న శ్రీహరికోట నుంచి విజయవంతంగా పరీక్షించింది.

–భారతదేశం ప్రపంచంలోనే తొలిసారిగా లెప్రసీని నిరోధించే వ్యాక్సిన్ తయారుచేసింది.

**రాష్ట్రీయం**

–ప్రముఖ అభ్యుదయ తెలుగు కవి, విమర్శకులు ఆవంత్స సోమసుందర్ ఆగస్టు 12న కాకినాడలో మరణించారు. సాహిత్యానికి ఆయనచేసిన సేవలకు గుర్తింపుగా 1979లో సోవియట్‌ల్యాండ్ నెహ్రూ బహుమతిని అందుకున్నారు.

–ఉభయ తెలుగురాష్ట్రాల్లో కృష్ణా పుష్కరాలు 2016ఆగస్టు 12 న ప్రారంభమయ్యాయి.

–పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అన్ని కేటగిరీల్లో కలిపి 4009 పోస్టులు భర్తీ చేయనున్నటుల్లు ఏపీపీఎస్సీ చైర్మన్ ఆచార్య పి ఉదయభాస్కర్ వెల్లడించారు. అన్ని పోస్టులకు వయోపరిమితి 40సంవత్సరాలని తెలిపారు.

–పన్నెండురోజులపాటు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన కృష్ణాపుష్కరాలు ఆగస్టు 23నముగిశాయి.

–గోదావరిపై మేడిగడ్డ,ప్రాణహితపై తుమ్మిడిహెట్టి పెన్‌గంగపై చనాఖ–కొరాట బ్యారేజ్‌ల నిర్మాణానికి సంబంధించిన ఒప్పంద పత్రాలపై తెలంగాణ సీఎం కేసీఆర్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌లు ఆగస్టు 23న ముంబైలో సంతకాలు చేశారు.

–ప్రతిపాదిత 17కొత్త జిల్లాలతోపాటు మొత్తం 27జిల్లాలలో కూడిన తెలంగాణ పటాన్ని రెవెన్యూ శాఖ ఆగస్టు 26న అందుబాటులోకి తెచ్చింది.

**ఆరోగ్యం**

–కంప్యూటర్ ఉపకరణాలతో కూడిన వచకైన విధానం మధుమేహ నియంత్రణకు గనణీయంగా తోడ్పడుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది.

–కర్తనాళాల తయారీని నియంత్రించే ఒక కొత్త జన్యువునుపరిశోధకులు గుర్తించారు.

–వ్యాధి నిరోధక చికిత్సను అందించడంద్వారా తీవ్రస్థాయి కీళ్లవాతం రోగుల్లో హృద్రోగముప్పును గనణీయంగా తగ్గించవచ్చని తాజా అధ్యయనంలో తేలింది.

–తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ.సిఫిలిస్ వ్యాప్తిని నిర్మూలించిన తొలి ఆసియా,పసిఫిక్ రీజియన్ దేశంగా థాయ్‌లాండ్ ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందింది.

–అనైతిక అద్దె గర్భాలను (సరగసీని) కట్టడిచేసే ముసాయిదా బిల్లు 'సరగసీ (రెగ్యులేషన్) బిల్లు–2016కు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

–రక్తంలో చక్కెర స్థాయిలను క్రమబద్దీకరించేందకు ఇన్సులిన్‌ను ఇంజెక్షన్ రూపంలో మధుమేహులు తీసుకుంటారు. వీరికి ఉపశమనం కలిగించి ఇంసెక్షన్‌లకు చెక్ పెట్టేందుకు ఇన్సులిన్‌మాత్రలు అందుబాటులో ఉన్నాయి.

–స్మార్ట్‌ఫోన్ ద్వారానే గుండెపోటును గుర్తించే వినూత్న మొబైల్ యాప్‌ను ఫిన్లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టర్కూ శాస్త్రవేత్తలు రూపొదించారు

–చిన్న పిల్లలకు సిటీస్కాన్ పరీక్షలు రాయవద్దని వైద్యులకు ప్రముఖరేడియాలజిస్ట్ కాకర్ల సుబ్బారావు సూచించారు.

**ఆర్థిక రంగం**

–వస్తు, సేవల పన్ను(జిఎస్‌టి) బిల్లు–2016కు కేంద్ర కేబినెట్ ఆగస్టు 3న ఆమోదం తెలిపింది. ఇది అమలు అయితే దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమల్లోకి వస్తుంది. ఈ పన్నును అసోం అసెంబ్లీ ఆగస్టు12న ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో ఈ బిల్లునమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది.

–విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడానికి కేంద్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. ఏకీకృత విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల విధానంలో భాగంగా 2016జూన్‌లో కీలక నిర్ణయాలను తీసుకుంది.

–పౌర విమానయాన రంగంలో నేరుగా 100శాతం ఎఫ్‌డీఐలకు కేంద్ర ప్రభుత్వం తాజాగా అనుమతి కల్పించింది. గతంలో ఇది 74శాతంగా ఉండేది.

–ఆర్‌బీఐ ఆగస్టు 9న ప్రకటించిన ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో కీలకరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు.

–జులైలో రిటైల్ ద్రవ్యోల్బణం 23నెలల గరిష్ట స్థాయికి చేరి 6.07శాతంగా నమోదైంది.

–భారతీయ రిజర్వ్ బ్యాంక్ 24వ గవర్నర్‌గా కొత్త సారథి ఉర్జిత్ పటేల్ నియమితులయ్యారు.

–రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఖేల్ ప్రోత్సాహన్ 2016పురస్కారం లభించింది.

–ఎస్‌బీఐ,ఐసీఐసీఐ బ్యాంకులను ఆర్‌బీఐ ఆగస్టు 26న వైఫల్యం చెందకూడని అతి పెద్ద బ్యాంకులుగా ప్రకటించింది.

**సాంకేతికత**

–భూమినిపోలిన ఆవాసయోగ్య పరిస్థితులున్న 20 గ్రహాలను శాస్త్రవేత్తల గుర్తించారు. సౌర కుటుంబానికి వెలుపల అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా)కు చెందిన కెప్లర్ వ్యోమనౌక కనుగొన్న దాదాపు 4వేల గ్రహాల్లో ఇవి ఉన్నాయి.

–తొలిసారిగా చంద్రుడిపైకి ప్రైవేటు వ్యోమనౌకను పంపుతున్న సంస్థ మూన్ ఎక్స్‌ప్రెస్ వెనుక ఓ భారతీయ అమెరికన్‌కృషి దాగుంది. 2017లో ఈ చరిత్రాత్మక ప్రయోగం చేపట్టేందుకు అమెరికా ప్రభుత్వం పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే.

–తమిళనాడులోని కూడంకుళం అణు విద్యుత్ కేంద్రం మొదటిదశను 2016 ఆగస్టు 10న భారత ప్రధాని మోడీ,రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ జాతికి అంకితం చేసారు.

–ప్రపంచంలోని తొలి క్వాంటమ్ ఉపగ్రహాన్ని చైనా 2016 ఆగస్టు 16న విజయవంతంగా ప్రయోగించింది. దీని ద్వారా అంతరిక్షంనుంచి భూమికి కాంతివేగం కన్నా వేగవంతమైన హ్యాకింగ్‌కు ఆస్కారంలేని కమ్యూనికేషన్లను సాగించడానికి వీలుకలుగుతుంది.

# శివ మాష్టారుకు జాతీయ అవార్డు!

### ప్రశంసల జల్లు.. సర్వత్రా హర్షాతిరేకం

**తాళం హనుమంతరావు, ఉండి(రావా) :** ఉండిలోని ప్రాచీనమైన జిల్లా పరిషత్తు హైస్కూలులో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న ఉండికి చెందిన ముదునూరి శివరామరాజు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనట్లు కేంద్ర మానవ వనరుల శాఖ(న్యూఢిల్లీ)నుంచి ప్రకటన వెలువడింది. వీరికి నెట్ ద్వారా సమాచారం అందింది. దీంతో ఉండి నియోజకవర్గంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్దలు ఆయనను అభినందనలతో ముంచెత్తారు. విద్యార్థుల అభివృద్దే ధ్యేయంగా, సమాజ శ్రేయస్సే పరమావధిగా, వృత్తే దైవంగా అంకిత భావంతో నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులు శివ మాష్టారు. ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న అనేక కార్యక్రమాల ద్వారా అక్షర



సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు శివరామారాజు



మంత్రులు, ఎంపీల సమక్షంలో కళా జాతాలో ప్రదర్శన

దీక్ష, నిరంతర విద్యా కేంద్రాల ఏర్పాటు, అక్షర వనిత, ఆరోగ్య విద్య, జన్మభూమి, పారిశుద్ధ్యం, బడి పిలుస్తోంది తదితర కార్యక్రమాల ద్వారా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను చైతన్య పరుస్తున్నారు. ప్రభుత్వం నుంచి అధికారుల నుంచి ఎన్నో బహుమతులు, అవార్డులను అందుకున్నారు శివ. జిల్లా ప్రజలకు కార్యక్రమాల ద్వారా చేరువైన శివ మాష్టారుకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికకావడం ఎంతో సముచితం, ముదావహం అన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

ఈసందర్భంగా ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు, డివైఈవో మద్దూరి సూర్య నారాయణమూర్తి, తహసిల్దారు వై దుర్గాకిశోర్, ఇన్‌చార్జి ఎంపిడివో వి రెడ్డియ్య, ఎంపిపి దలియ లక్ష్మి, జడ్‌పిటిసి కరిమెరక తులసి, వైస్ఎంపిపి మంతెన కృష్ణకుమారి, ఉండి సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

# వరిచేలకు నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నాం!

### ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా):** ప్రస్తుత వేడి వాతావరణం వలన వరి చేలకు పుష్కలంగా సాగు నీటిని అందించేందుకు కాలువ గట్లు బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి బలోపేతం చేయిస్తున్నట్లు ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు చెప్పారు. మహదేవపట్నం వద్ద బలహీనంగా ఉన్న కాలువ గట్లను ఆయన పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను, నీటి సంఘాలను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలువపై రిటైనింగ్ వాల్స్‌నె నిర్మించిన హయగ్రీవా కంపెనీ



మహాదేవపట్నం వద్ద కాలువ గట్టును పరిశీలిస్తున్న ఉండి ఎమ్మెల్యే శివ తదితరులు

కాంట్రాక్టరు పనులల్లో అవకతవకలను పాల్పడ్డారని ఆరోపించారు. నాణ్యత లేకుండా పనులను చేసినా అధికారులు ఎందుకు పట్టించుకోలేదని మండి పడ్డారు. అయితే బిల్లులు ఎలా చెల్లించారని ప్రశ్నించారు. నీటి సంఘం డిసి చైర్మన్ తోట ఫణి మాట్లాడుతూ గతంలో పనులు చేసిన కాంట్రాక్టరు పనులను సరిగ్గా చేయలేదన్నారు.

శివారు ప్రాంతాలకు నీరందేలా చర్యలు తీసు కుంటా మన్నారు. మండల సర్పంచుల చాంబరు అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్ మాట్లాడుతూ కాలువకు వదిలిన ప్రతి నీటి బొట్టు సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి కరిమెరక తులసి, ఉప సర్పంచ్ ఎం నర శింహరావు, బొక్కా రాముడు, వేగేశ్న అనంతలక్ష్మి, సుజాత, సూర్యనారాయణరాజు, సూర్య నారాయణ రాజు, చిట్టిబాబు, ఎంపిటిసి గంధం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి!

### – ఉండి ఎమ్మెల్యే శివరామరాజు



చెరుకువాడ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివరామరాజు

**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా):** నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని కట్టించే కార్యక్రమాలను దాతల సహకారంతో విజయవంతం చేయాలని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. చెరుకువాడ పంచాయితీ వద్ద సర్పంచ్ జయమంగళ కుమారిమహంకాళి అధ్యక్షతన సభ జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన లేని నియోజకవర్గంగా జిల్లా అగ్రస్థానం సాధిద్దా మన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దలియ లక్ష్మి, జడ్‌పిటిసి కరిమెరక తులసి, ఎంపిటిసి కట్టా సావిత్రి, ఉప సర్పంచ్ కొండవేటి శ్రీనివాసరావు, ఈసుపత్రి కమిటీ చైర్మన్ కట్టా రామచంద్రుడు, జన్మభూమి కమిటి సభ్యులు యిర్రింకి బుజ్జి, కోట వెంకటేశ్వరరావు, వెంకట్రాజు, కృష్ణరాజు, ఎంపిడివో వీరమల్లు రెడ్డియ్య, కార్యదర్శి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

### సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ1.80కోట్లు మంజూరు చేస్తా

చెరుకువాడ గ్రామంలో సిమ్మెంటు రోడ్ల నిర్మాణాలకు ఇప్పటికి రూ40లక్షలు మంజూరు చేసానని, గ్రామంలోని రోడ్లన్నీ సీసీ రోడ్లుగా అభివృద్ధి పర్చేందుకు అవసరమైన రూ1.80లక్షల నిధులను సమకూర్చుతానని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు హామీ ఇచ్చారు. చెరుకువాడ పంచాయితీ నిధులు రూ11లక్షల వ్యయంతో రాజుపేట మంచినీటి చెరువు వద్ద నిర్మించ తలపెట్టిన ఫిల్టరు బెడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు.

# పారిశుద్ధ్య మెరుగుకు అందరూ సహకరించాలి



**తాళం హనుమంతరావు,ఉండి(రా.వా):** గ్రామంలో పారిశుద్ధ్య నివారణకు ప్రజలంతా సహకరించాలని చెరుకువాడ సర్పంచ్ జయమంగళ కుమారి మహంకాళి అన్నారు. చెరుకువాడలో ఐఎస్ఎల్‌ల నిర్మాణ పనులకు సర్పంచ్ శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయితీతో పాటు గ్రామస్తులు భాగస్వాములు అయినప్పుడే ఏకార్యక్రమం అయినా సఫలీకృతం అవుతుందన్నారు. బహిరంగ మల విసర్జన వల్ల ఎన్నో దుష్పరి నామాలు సంభవిస్తాయన్నారు. సమాజం ఆరోగ్యంగా మనుగడ సాగించడానికి వ్యక్తిగత శుభ్రత అవసరమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో వీరమల్లు రెడ్డియ్య, కార్యదర్శి గోపాలకృష్ణ, ఉంగరాల నాగేశ్వరరావు, యిర్రింకి బుజ్జి, వెంకట్రాజు, మెంబరు సునీత తదితరులు హాజరయ్యారు.

### సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శివ

**తాళం హనుమంతరావు, ఉండి(రావా):** చెరుకువాడ గ్రామంలో చురుగ్గా సాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణాలను ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు పరిశీలించారు. ఈసందర్భంగాఎమ్మెల్యే సమక్షంలో క్షత్రియ యవకులు మాట్లాడుతూ రాజులపేటలో సీసీ రోడ్డు 400మీటర్లు నిర్మించేందుకు ఎమ్మెల్యే శివరామరాజు రూ26.50లక్షలను మంజూరు చేసారన్నారు. ప్రజావిరాళంగా 20శాతం స్థానికక్షత్రియ యవకులు రూ5.40లక్షలు భరిస్తున్నామని చెప్పారు. పెడింగులో ఉన్న ఈరోడ్లు నిర్మాణం ఎమ్మెల్యే సహకారంలో ఇప్పటికి మోక్షం లభించిందంటూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో పెనుమత్స బాబీ, నడింపల్లి వెంకట్రాజు, రాజంరాజు, శూర్పరాజు, కృష్ణరాజు, కలిదిండి సూరిబాబు, యిర్రింకి జుజ్జి, ఉంగరాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉండిలో సమ్మె సంపూర్ణం, ప్రశాంతం

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేషన్లు దేశవ్యాపితంగా ఇచ్చిన పిలుపు మేరకు ఉండిలో సమ్మె జయప్రదం అయ్యింది. బ్యాంకులు, ఫ్యాక్టరీలు, విద్యా సంస్థలు, రవాణా పూర్తిగా స్థంభించిపోయాయి. సిపిఎం. సిపిఐ, ఎంసిపిఐల ఆద్వర్యంలో సమ్మె విజయ వంతం అయ్యింది. కార్మిక సంఘాల నాయకులు జట్లు, జట్లుగా పట్టణంలో తిరిగి దకాణాలను, సంస్థలను బ్యాంకులను మూయించారు. ప్రదర్శన నిర్వహించి అనంతరం సెంటరులో బహిరంగ సభ జరిపి12 ప్రధాన కోర్కెల సాధన కోసం సమ్మె చేస్తున్నట్లు వివరించారు. కనీస వేతనం రూ18వేలు ఇవ్వాలని, బలవంత భూసేకరణను నిలిపి వేయాలని, అధిక ధరలను అరికట్టాలని, కార్మిక చట్టాల్లో మార్పులు నిలిపివేయాలని డిమాండ్లతో సమ్మెకు



ఉండి సెంటరులో సీఐటీయూ సభ

కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కార్యక్రమంలో సిపిఎం నాయకులు యిర్రింకి సాయిబాబు, డి. శ్రీనివాస్, సిపిఐ నాయకులు కె. వెంకట్రావు, సలపన సురేష్, నేతల లక్ష్మి, ఎంసిపిఐ నాయకులు గులిబిల్లి రాంబాబు తదితరులు నాయకత్వం వహించారు.

# రాజధానిలో 'రాజన్న'కు ఘననివాళి

**రాజధాని ప్రతినిధి – తుళ్ళూరు :** రాజధాని ప్రాంతం, మండలకేంద్రమైన తుళ్లూరు పరిసర గ్రామాలలో దివంగత ముఖ్యమంత్రి డా॥ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 7 వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తుళ్ళూరు, శాఖమూరు,మందడం, వెంకటపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, లింగాయ పాలెం, పెదపరిమి తదితర గ్రామాల్లో వైఎస్ చిత్ర పటాలకు, విగ్రహాలకు వైఎస్ఆర్.సి.పీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పెదపరిమి,శాఖమూరు,తుళ్ళూరులో వైఎస్ఆర్‌సీ.పీ తాడికొండ నియోజకవర్గ కన్వీనర్ కత్తెర హెనీ క్రిస్టినా వైఎస్ చిత్రపటాలకు పూల



రాయపూడిలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నేతలు

మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైఎస్. రాజశేఖర్ రెడ్డి తన పాలనలో వృద్ధాప్య ఫించన్లు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాలను అమలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయారని కొనియాడారు.వర్ధంతి కార్యక్రమంలో వైఎస్ ఆర్. సి.పీ మండల అధ్యక్షులు బత్తుల కిషోర్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాయపూడిలో...**

రాయపూడిలో ఆర్అండ్‌బీ రహదారి ప్రక్కన ఉన్న వైఎస్ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కంభంపాటి రమేష్, నందూరి శంకర్రావు, కంభం పాటి శ్రీనివాసరావు, బుజ్జి, చిలకా చంద్రరావు, తురకా బాబురావు,దస్ నెంబర్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# జనం కష్టాలను తీర్చిన మహానేత వైఎస్సార్

### – మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** బడుగు, బలహీన వర్గాల సమస్యలను అర్థం చేసుకుని జనరంజికంగా పాలన చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అని వైఎస్‌సిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు అన్నారు. ఉండి మెయిన్ సెంటరులో వైఎస్ 7వ వర్ధంతి సందర్భంగా వైఎస్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్రాజు మాట్లాడుతూ వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన



ఉండిలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సర్రాజు

వాగ్దానాలతో బాటు చేయని హామీలు నెరవేర్చి జన హృదయ నేతగా గుండెల్లో కొలువై ఉన్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చేక వాటిని బుట్టదాకలు చేసిందని ఎద్దేవా చేసారు. అనంతరం సంత మార్కెట్ వద్ద ఉన్న విగ్రమానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. తదనంతరం ఉండి ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గులిపల్లి అచ్చారావు, గడి జయలక్ష్మి, అల్లూరి వెంకట్రాజు, అంబళ్ల సీతారామ్, కరెమెరక శివనాగరాజు, బొత్సా అచ్చారావు, ప్రమీల, ఆందూరి రాజు, సుందం కుమార్, అంగర రాంబాబు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్
రాజధాని వార్తలు క్లాసిఫైడ్స్
గృహము * ప్లాట్లు * మిషనరీ * వివాహాలు * కొనుగోళ్ళు * అమ్మకాలు * విద్య * ఉద్యోగం * ఉపాధి
బాక్స్ క్లాసిఫైడ్స్ ప్రకటన కేవలం రూ. 500/- మాత్రమే
నూతన, పాత వాహనములు, భవనములు కొనుగోలు చేయాలన్నా, విక్రయించాలన్నా క్లాసిఫైడ్స్‌లో ప్రకటనలు ఇచ్చి ఎక్కువ ప్రయోజనాన్ని పొందండి
రాజధాని వార్తలు
6-45/1, రాయపూడి (పోస్టు), తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. - 522 237
సెల్ : 94406 62699, 96768 44442, ఇ-మెయిల్ : info@rajadhanivartalu.com
గమనిక : క్లాసిఫైడ్స్, వివాహ వేదిక, ఇతర ప్రకటనలకు స్పందించే ముందు విచారించుకోవల్సిందిగా పాఠకులకు మనవి. ప్రకటనదారు చెపుతున్న లేదా చేసుకున్న క్షేమములతో రాజధాని వార్తలు పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు.

• హజ్‌యాత్ర దృశ్యాలు


హజ్‌కు వెళుతున్న షంషేర్‌ఖాన్‌ను అభినందిస్తున్న గుంటూరు ఎమ్మెల్యే ముస్తఫా


హజ్ యాత్రికులకు ఉచిత మందులు అందచేస్తున్న ఒవైసీ ఆసుపత్రి బృందం


హజ్‌కు వెళుతున్న తయ్యబ్‌ఖాన్ బృందం- రాయపూడి


హజ్ యాత్రికులకు సేవలందిస్తున్న వాలెంటీర్ మహ్మద్ మొహిజ్ ఖాన్, పోలీసులు

# కొనసాగుతున్న ప్రజాసాధికార సర్వే


సర్వే నిర్వహిస్తున్న సెక్రటరీ గాదె వెంకటప్పయ్య


సర్వే వివరాలు సేకరిస్తున్న వీఆర్వో శోభరాణి

**రాజధాని ప్రతినిధి- తుళ్ళూరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి చేపట్టిన ప్రజాసాధికార సర్వే కార్యక్రమం రాజధాని ప్రాంతంలో పలు ఇబ్బందుల నడుమ కొనసాగుతోంది.సర్వే ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఆశించిన స్థాయిలో సర్వే జరగడంలేదు.రోజు 14 గృహాలను సర్వే చేయాల్సి ఉండగా 5-6 గృహాలకు మించి వివరాలను నమోదు చేయలేకపోతున్నారు. సర్వేలో 80 రకాల కాలమ్స్‌ను ఎన్యూమరేటర్లు పూర్తిచేయాల్సి ఉంది. అయితే టాబ్‌లు సాంకేతిక కారణాలు, ఇతరత్రా సమస్యలతో మొరాయి స్తున్నాయి. తుళ్లూరు మండలంలో 21 గ్రామలు ఉండగా అధికారులు సెప్టెంబరు నెలాఖరునాటికి సర్వేను పూర్తిచే యాలన్న లక్ష్యంతో ఉన్నారు.ఇందుకు అనుగుణంగా కొన్ని అవ రోధాలు ఎదురవుతున్నప్పటికి సర్వే కొన సాగిస్తున్నారు.

ఒక్కో గ్రామంలో కొంతమంది అధికారులు బృందాలుగా ఏర్పడి సర్వే నిర్వహిస్తున్నారు. రాయపూడిలో పంచాయితీ కార్యదర్శి గాదె వెంకటప్పయ్య, వి.ఆర్.ఓ. శోభారాణి, వి.ఆర్.ఏ.ఖాదర్‌తో పాటుతో సిబ్బంది మహేష్, కోటేశ్వరరావు, ఏలియా, లాజరు, రాజమణెమ్మ, సురేష్ పాల్గొంటున్నారు.

# సేవకునికి సత్కారం

– ఉత్తమ అధ్యాపకునిగా 'బాషా' ఎంపిక

**రాజధాని ప్రతినిధి–విజయవాడ:** కంచికచర్లలో కార్పెంటర్ కుటుంబానికి చెందిన మహ బాషా ఎంఎస్సీ మధ్యప్రదేశ్‌లోని భోపాల్ యూనివర్శిటీలో పూర్తి చేశారు. 1981లో అధ్యాపకునిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అక్షరకృష్ణ కార్యక్రమంలో భాగంగా వయోజనులను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేశారు. మండలంలోని 12 గ్రామాల్లో రాత్రి ఏడు నుంచి 11 గంటల వరకు సైకిల్‌పై తిరిగి విద్య ఆవశ్యకతను తెలియజేశారు. దాదాపు ఆరు వేల మందికి అక్షరజ్ఞానాన్ని ప్రసాదించినట్లు ఆయన వివరించారు. ఎయిడ్స్‌పై అవగాహన కార్య క్రమాలు నిర్వహించారు. అప్పటి గవర్నర్ రంగరాజన్ నుంచి 'ఏ కాలేజ్ ఆఫ్ లైఫ్ సేవియర్' అవార్డును అందు కున్నారు. తెలుగు బాషా పరిరక్షణకు కృషి చేసారు. ఈ నెల 7వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి అవార్డు అందజేసి సత్కరించనున్నారు.

## నాగార్జునకొండను సందర్శించిన ఫ్రాన్స్ దేశస్తులు



**విజయపురిసౌత్ :** గుంటూరు జిల్లాలోని ప్రపంచ పర్యాటక కేంద్రం నాగార్జున కొండను 22 మంది ఫ్రాన్స్ దేశస్తులు సందర్శించారు. తొలుత విజయపురిసౌత్ నుండి లాంచి ద్వారా నాగార్జున కొండకు చేరుకున్నారు. అక్కడి మ్యూజియంలోని బుద్ధుని పాలరాతి విగ్రహాన్ని, రాతి యుగంనాటి పనిముట్లను, బుద్ధుని జాతక కథలను, సింహల విహార్, అశ్వమేథ యాగ శాల, దలైలామా నాటిన బోధి వృక్షాన్ని వారు సంద ర్శించారు. అనంతరం అనుపు ఎత్తిపోతల జలపాతాన్ని వీక్షించారు.

## రాష్ట్రవ్యాప్తంగా రేడియాలజిస్టుల సేవలు బంద్

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** పీసీ అండ్ సీఎన్‌డిటీ చట్టంలో హేతుబద్ధంగా లేని అంశాలను వ్యతిరేకిస్తూ ఇండియన్ రేడియా లజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ (ఐఆర్‌ఐఏ) ఇచ్చిన దేశవ్యాప్త బంద్‌లో భాగంగా నగరంలోని రేడియాలజిస్టులంతా విధులను బహిష్కరించి బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ రోడ్డులోని మిడ్‌సిటీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐఆర్‌ఐఏ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చాప్టర్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వి.ఎన్.వరప్రసాద్ మాట్లాడుతూ బంద్ విజయవంతం కావడం ద్వారా దేశవ్యాప్తంగా రేడియాలజిస్టులంతా ఏకతాటిపై ఉన్నారని రుజువైందన్నారు. గత ఏడాది కాలంగా ఈ చట్టం వల్ల కలిగే పష్టాలను గురించి అనేక రూపాలలో కేంద్రం దృష్టికి తెస్తున్నామని, దానిలో ఉన్న కొన్ని ఇబ్బందికర అంశాలు తొలగించేందుకు ప్రభుత్వం మౌఖికంగా ఒప్పుకుంటున్నా చట్టప్రకారం మార్పులు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీసీ అండ్ పీఎన్‌డిటీ చట్టానికి తాము వ్యతిరేకం కామని, చిన్నచిన్న కారణాలకు కూడా వైద్యులను బాధ్యులు చేస్తూ శిక్షలు వేయడం ఎంతవరకూ సంబంధిశామన్నారు. ఏడాది నుంచి వివిధ రూపాలలో ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించన కారణంగానే బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. మరో వారం రోజుల పాటు బంద్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. గడువు పూర్తయిన తరువాత కూడా ప్రభుత్వం దిగిరాకపోతే తదుపరి ఆందోళనకు ప్రణాళిక సిద్ధం చేస్తామని హెచ్చరించారు. చట్టం చేసేప్పుడు సంబంధిత వ్యక్తుల అభిప్రాయాలు తీసుకోకపోవడం వల్లే ఇబ్బందులు ఎదురౌతున్నాయన్నారు.. ఎమర్జన్సీ కేసులు మాత్రమే బంద్ సమయంలో చూడటం జరుగుతుందని, ఇతర కేసులు ఏమీ ముట్టుకునే ప్రసక్తి లేదన్నారు.

## లాటరీతోనే బార్లు..కొత్త పాలసీ ఖరారు



**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** ఏపిలో బార్ల లైసెన్సులు మంజూరు కాబోతున్నాయి. కొత్త విధి విధానాలపై అధికారులతో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విజయవాడలో సమీక్షించారు. ఎలాంటి వివాదాలకు తావులేకుండా లాటరీ పద్ధతినే అవలంబించాలని నిర్ణయించారు. గత డిసెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం మద్యం విధానాన్ని మారుస్తూ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమైంది. మద్యం వ్యాపారులు కొందరు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తవిధానం ఏమాత్రం సబబుగా లేదని, పారదర్శకంగా ఉండే విధానాన్ని అమలు చేయాలని కోర్టు సూచించింది. దీంతో లాటరీ విధానానికే మొగ్గు చూపిన మంత్రి.. సెప్టెంబర్‌లో ప్రకటన చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై మంత్రి మాట్లాడుతూ కొత్తగా తీసుకు రాబోయే బార్ పాలసీ అందరికీ ఆమోదయోగ్యంగా ఉండబోతోందని చెప్పారు. ఆదాయమే ధ్యేయంగా కాకుండా వ్యాపారులకు నష్టం రాకుండా న్యాయపరమైన చిక్కులు లేకుండా రూపొందిస్తున్నట్టు తెలిపారు.

## టక్కర్, రాజీవ్‌శర్మలకు 3 నెలల పొడిగింపు

– రెండు రాష్ట్రాల సీఎస్‌ల కొనసాగింపు ఉత్తర్వులు జారీ

**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శు(సీఎస్)ల పదవీకాలాన్ని మరో 3నెలల పొడిగించేందుకు కేంద్రం అంగీకరించింది. ఈ మేరకు ప్రధాని మోదీ సదరు ఫైల్లపై సోమవారం సంతకం చేశారు. దీంతో ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) ఉత్తర్వులు జారీచేసింది. ఈ సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ఢిల్లీలోని ఇద్దరు రెసిడెంట్ కమీషనర్లకు తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్ సీఎస్ టక్కర్ ఈ నెలాఖరున రిటైర్ కావాల్సి ఉండగా ఆయనకు పొడిగింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే లేఖ రాసింది. ఐఏఎస్‌ల పదవీకాలం ముగిశాక పొడి గింపునకు ప్రధాని ఆమోదం తప్పనిసరి. వారిని గరిష్ఠంగా 6నెలలు కొనసాగించే విచక్షణాధికారం ప్రధానికి మాత్రమే ఉంది. తెలంగాణా సీఎస్ రాజీవ్‌శర్మకు ఇప్పటికే 3నెలల పొడిగింపు ఇచ్చిన నేపథ్యంలో ఈ వ్యవధి ముగియగానే రిటైర్ కావాల్సి ఉంటుంది. అయితే, ఏపి కోరితే టక్కర్‌కు మరో 3నెలల పొడిగింపు లభించే ఆవకాశం ఉందని పీఎంవో వర్గాలు తెలిపాయి.

## ఇంజనీరింగ్ కళాశాలల్లో బయోమెట్రిక్ విధానం తప్పనిసరి



**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** ప్రతి ఇంజనీరింగ్ కళాశాలలోనూ ఆధార్‌తో కూడిన బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని జేఎన్టీయూకే ఉపకులపతి వీఎస్ఎస్.కుమార్ ఆదేశాలు జారీచేశారు. వీలైనంత త్వరగా కళాశాలలో అమలుకు యాజమాన్యం రంగం సిద్ధం చేయాలన్నారు. త్వరలో జియోట్యాగింగ్ విధానాన్ని కూడా అనుసరిస్తామని ఆయన తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడలోని వర్సిటి అలూమ్ని ఆడిటోరియంలో మంగళవారం వర్సిటి పరిధిలోని 8 జిల్లాల ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపల్స్ యాజమాన్యంతో బయోమెట్రిక్ విధానంపై ఆయన మాట్లాడారు. కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరును పక్కాగా అమలు చేసేందుకు బయోమెట్రిక్ విధానాన్ని తీసుకొస్తున్నామన్నారు. ఇది అమలు చేయటంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఎన్ఐసీ)కు అనుసంధానమయ్యే పద్ధతి, ఆధార్ చివరి ఎనిమిది అంకెలతో అనుసంధానం కావటం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ సీహెచ్.సాయిబాబు మాట్లాడుతూ ప్రస్తుతమున్న హార్డ్‌వేర్‌తోనే బయోమెట్రిక్ విధానాన్ని అనుసరించాలన్నారు. ఉద్యోగులకు, విద్యార్థులకు ప్రత్యేక ఐడీ కేటాయించాలని, జియోట్యాగింగ్‌ను సమన్వయపర్చుకోవాలన్నారు. ఈ పాస్ ద్వారా ప్రభుత్వ పోర్టల్‌కు, సీఎం డ్యాష్‌బోర్డ్‌కు, జేఎన్టీయూ పోర్టల్‌కు అనుసంధానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ బి.ప్రభాకరరావు, ప్రొఫెసర్ జేవీఆర్.మూర్తి. డాక్టర్ ఎఎస్ఎన్ చక్రవర్తి, ఓఎస్డీ కేవీ.రమణ, డీఈపి.సుబ్బారావు, ఇతర డైరెక్టర్లు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## నరసరావుపేటలో సూపర్ స్పెషాలిటి ఆస్పత్రి నిర్మాణం



**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** పల్నాడుకు ముఖ్య ద్వారంగా ఉన్న నరసరావుపేట పట్టణంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి 300 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రభుత్వం ముంజూరు చేసింది. ఆస్పత్రి నిర్మాణ పనులు వారం రోజుల్లో ప్రారంభం కానున్నాయి. భవ నాలు, ఆస్పత్రి పరికారల కోసం రూ. 70 కోట్లు ప్రభుత్వం ముంజూరు చేసింది. తొలి విడతగా భవానాల నిర్మాణానికి రూ. 20కోట్లు నిధులు విడుదలయ్యాయి. పనులకు టెండర్‌ను ప్రభుత్వం ఖరారు చేసింది. రూ. 20 కోట్ల అంచనా వ్యయంపై ఒక్క శాతం లెస్‌కు టెండర్ దాఖలైంది. హైదరాబాద్ టీజేపీఆర్ సంస్థ ఆస్పత్రి నిర్మాణ పనులు టెండర్‌ను దక్కించు కుంది. మూడంతస్థుల్లో ఒక బ్లాక్ నిర్మాణాన్ని ప్రస్తుతం చేపడుతున్నారు. ఏడాదిన్నరలో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా వైద్య ఆరోగ్య శాఖ ఇంజనీరింగ్ విభాగం ప్రణాళికలు రూపొందించింది.

**నీటిపారుదలశాఖస్థలంలో..**

పల్నాడుకు ముఖ ద్వారంగా ఉన్న నరసరావుపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం ఈ ప్రాంత పేదలకు విస్తృత వైద్య సేవలు అందేందుకు దోహదపడనుంది. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆస్పత్రి నిర్మాణానికి మునిసిపాలిటీ వందేళ్ల ఉత్సవాలు సందర్భంగా గత డిసెంబర్‌లో శంకుస్థాపన చేశారు. నీటి పారుదల శాఖ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఆస్పత్రి నిర్మిస్తారు. ఇందుకోసం 4.76 ఎకరాల స్థలాన్ని ఇరిగేషన్ శాఖ నుంచి సేకరించారు. ఈ నెలలో రెవెన్యూ శాఖ స్థల స్వాదీన పత్రాలను వైద్య ఆరోగ్య శాఖకు అందించింది. వెను వెంటనే భవనాల నిర్మాణ టెండర్‌ను ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుతం వంద పడకల ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి పల్నాడు రోడ్డులో నిర్వహిస్తున్నారు. 300 పడకల ఆస్పత్రి నిర్మాణం పూర్తయిన తరువాత కూడా ఈ ఆస్పత్రి నుంచి కొన్ని వైద్య సేవలను ప్రజలకు అందించాలని నిర్ణయించారు.

**రెండు జిల్లాలకు..**

గుంటూరు, ప్రకాశం జిల్లాల ప్రజలకు ఈ ఆస్పత్రి అందుబాటులోకి రానుంది. ఉన్న ఏరియా ఆస్పత్రి పరిధిలో ప్రకాశం జిల్లాలోని సంతమాగులూరు తదితర మండలాలు ఉన్నాయి. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తే ప్రకాశం జిల్లాలోని కొన్ని మండలాలను కూడా ఈ ఆస్పత్రి పరిధిలోకి తీసుకురావాలని వైద్య ఆరోగ్య శాఖ యోచిస్తోంది. అత్యవసర వైద్య సేవల కోసం పల్నాడు ప్రాంత ప్రజలను గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తరిలిస్తున్నారు. దీంతో సకాలంలో వైద్య సేవలు అందక వారి ఆరోగ్య పరిస్థితి విషమిస్తున్న సందర్భాలు ఉన్నాయి. నరసరావుపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే పల్నాడు ప్రాంతంలో పాటు ప్రకాశం జిల్లాలోని కొన్ని మండలాలకు విస్తృత వైద్య సేవలు అందే అవకాశం ఉంటుంది.

• టిఫెన్‌కు కేరాఫ్ 'చినస్వామి రాజధాని హోటల్'

**చినస్వామి రాజధాని హోటల్ ఇప్పుడు రాజధానిలో మంచి జోరుగా సాగుతున్న టిఫెన్ హోటల్.. ఉదయం, సాయంత్రం కొత్తరకం టిఫెన్‌లతో మంచి రుచులను అందిస్తూ.. అల్పాహార ప్రియులను ఆకట్టుకుంటోంది. ప్రతీ రోజు కస్టమర్లతో కిట కిటలాడుతూ పరిసర ప్రాంతాల్లో మంచి హోటల్‌గా గుర్తింపు తెచ్చుకుంటోంది. వెలగపూడిలో సచివాలయం వద్ద వెలసిన టిఫెన్ సెంటర్లలో మంచి రుచులను అందిస్తూ మన్ననలు అందు కుంటోంది.**

– రాజధాని ప్రతినిధి – తుళ్లూరు



## శ్రీశైలానికి హెలికాప్టర్ సర్వీస్

**రాజధాని–శ్రీశైలం :** రాష్ట్రంలో తొలిసారి టెంపుల్‌టూరిజం పేరుతో శ్రీశైలానికి హెలికాప్టర్ సర్వీసును ప్రారంభించారు. ఢిల్లీ నుంచి బద్రినాథ్, కేదారనాథ్‌లకు సర్వీసులను నడుపుతున్న సుమిత్ ఏవియేషన్ సంస్థ కృష్ణా పుష్కరాల్లోనే ఈ సర్వీసును ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ సకాలంలో అనుమతులు రాకపోవడంతో నడపలేకపోయామని సంస్థ డైరెక్టర్ ఎన్‌వీఆర్ సురేష్ ఇక్కడ తెలిపారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి ఒక్కో ప్రయాణికుడు రానుపోను టిక్కెట్ ధర రూ.15000గా నిర్ణయించారు. యాత్రికులను సున్నిపెంట వద్ద ప్రత్యేక హెలిప్యాడ్ నుంచి శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో ఇన్నోవా వాహనంలో దేవస్థానికి తీసుకొస్తారు. ఏసీ గది వసతి సౌకర్యం కల్పిస్తారు. అమ్మవారి కుంకుమార్చన, స్వామివారి అభిషేకంలో పాల్గొంటారు. కృష్ణానదిలోకి రోప్‌వే ద్వారా వెళ్ళి బోటు షికారు చేయించి తిరిగి ప్రయాణికులను హెలికాప్టర్ వద్దకు చేరుస్తారు. ఇందుకు దేవస్థానం అదనంగా ఒక్కొక్కరి నుంచి రూ.2వేల వసూలు చేస్తారు. సామాన్య, మధ్యతరగతి ప్రయాణికులు హెలికాప్టర్‌లో నల్లమల అందాలు, కృష్ణమ్మ సోయగాలు తిలకిస్తూ శ్రీశైలం పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం కోసం 10నిమిషాల పాటు జాయ్ ట్రిప్ నిర్వహించనున్నారు. దీనికి ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.2,500 వసూలు చేస్తారు. గ్రూపులకు చార్జీలలో మినహాయింపు ఉంటుందని డైరెక్టర్ సురేష్ పేర్కొన్నారు.

## ఐదు వేల పాఠశాలల డిజిటలైజేషన్



**రాజధాని ప్రతినిధి–కొల్లూరు :** రాష్ట్రంలో ఐదు వేల ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజేషన్ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. గుంటూరు జిల్లా కొల్లూరు మండల పరిధిలోని అనంతవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతుల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్ఆర్ఐ కనకమేడల శివశంకర్ సహకారంతో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతులను ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి సాంకేతికతను అనుసంధానించి డిజిటల్ తరగతులను ఏర్పాటు చేయనున్నామన్నారు. రానున్న గాంధీజయంతి నాటికి రూ.100 కోట్లు వెచ్చించి వెయ్యి పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభించాలన్నది. తమ లక్ష్యమన్నారు ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ విద్యాశాఖ అభివృద్ధికి రూ.21వేల కోట్లు కేటాయించామన్నారు.వీటిలో ఐదు వేల కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, క్రీడలు, మ్యూజిక్, స్వచ్ఛభారత్, మనం వనం వంటి కార్యక్రమాలకు కేటాయించి విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపర్చనున్నామన్నారు.

# అధికార పార్టీ అండతోనే దళితులపై దాడులు

• ప్రతి దాడులకు దిగితే తట్టుకోలేరు

• దళిత ఉద్యమాన్ని విశాల వేదికగా మార్చాలి

• ఆలిండియా దళిత్ రైట్స్ ఫెడరేషన్ నిరసన సభలో వ్యక్తుల ధ్వజం

**రాజధాని ప్రతినిధి–విజయవాడ :** భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే దేశ వ్యాపితంగా దళితుల పై దాడులు జరుగుతున్నాయని వివిధ సంఘాల దళిత నేతలు ధ్వజమెత్తారు. ప్రభుత్వ అండతో మతోన్మాద సంఘ్ పరివార్ శక్తులు పేట్రేగిపోతున్నాయని, అంబేద్కర్ ఇచ్చిన పిలుపుతో దళితులంతా వాటిని ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దళితులపై దాడులను, అత్యాచారాలను నిరసిస్తూ ఆల్ ఇండియా దళిత్ రైట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో భారీ ర్యాలీ, బహిరంగం సభలు జరిగాయి. తొలుత తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఫెడరేషన్ జాతీయ కన్వీనర్ కందుల ఆనందరావు, వివిధ దళిత సంఘాల నేతలు పూలమాలలు వేసి, అక్కడి నుండి ప్రదర్శన ప్రభుత్వాస్పత్రి, మహాత్మాగాంధీ రోడ్డు, కారల్‌మార్క్స్ రోడ్డు, బీసెంట్ రోడ్డు, లెనిన్ సెంటర్ మీదగా గాంధీనగర్‌లోని అలంకార్ సెంటర్‌కు చేరుకుంది. అనంతరం అక్కడ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు వై. కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో ఫెడరేషన్ కన్వీనర్ ఆనందరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళితులను, క్రిస్టియన్లను, ముస్లింలను లక్ష్యం చేసుకుని దాడులు కొనసాగిస్తోందని ఆగ్రహించారు. సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ విషయంలో ప్రధాన నిందితుల్ని ఇప్పటి వరకు అరెస్టు చేయలేదన్నారు. చనిపోయిన గోవుల చర్మం వలిస్తే పెద్ద నేరంగా పరిగణిస్తూ దళితులను చిత్రహింసలు పెట్టిన సంఘటనలు గుజరాత్‌లోని ఉనాలో, ఆంధ్రప్రదేశ్‌లోని అమలాపురంలో చోటుచేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. దళితులపై దాడులు జరిగినా పోలీసులు ఎఫ్ఐఆర్ కట్టడం లేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ 1960 దశకంలో కృష్ణాజిల్లా కంచికచర్లలో ప్రారంభమైన దళితులపై దాడులు కారంచేడు, చుండూరు, నీరుకొండ మీదగా గుజరాత్, హర్యానా, అమలాపురం ప్రాంతాల్లో వ్యాపించాయని గుర్తు చేశారు. చనిపోయిన ఆవు చర్మాన్ని వలవడమనేది కులవృత్తిగా వస్తోందని, గో సంరక్షణ పేరుతో చనిపోయిన జంతువుల్ని కుడా ముట్టుకోనివ్వకపోవడం దుర్మార్గమన్నారు. దళిత వర్గాలు మేలు కోకపోతే భవిష్యత్‌లో ఇంతకంటే ప్రమాదకరమైన పరిస్థితులు రావచ్చుని హెచ్చరించారు. సీపీఎం నగర కార్యదర్శి దోనేపు కాశీనాథ్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులే కాదు, రచయి తలు, సాహితీవేత్తలు, మేధావులు సైతం హత్యలకు గురువుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. సీపీఐ నగర కార్యదర్శి దోనే పూడి శంకర్ మాట్లాడుతూ జేఎన్‌యూలో కన్హయ్‌కుమార్, సెంట్రల్ వర్సిటీలో రోహిత్ వేముల ఇటీవల సామాజిక న్యాయం కోసం బలహీనవర్గాలన్నీ కలిసి పని చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారన్నారు. దళితుల్ని చంపొద్దు నన్ను చంపండి అని మోడీ చేసిన ప్రకటనను నమ్మే స్థితిలో ఎవ్వరూ లేరన్నారు.



## హజ్ యాత్రలో..

# వెల్లివిరిసిన మానవత్వం



మక్కాలోని అల్ మస్‌జిత్ అల్‌హరం



హజ్‌యాత్రికులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మస్తఫా, ఎమ్మెల్సీ షరీఫ్, హజ్‌కమిటీ చైర్మన్ మొహమిన్‌అహ్మద్ హుస్సేన్, ముఫ్తీఫారుక్ తదితరులు



హజ్‌యాత్రికులు

**రాజధాని ప్రతినిధి - తుళ్లూరు :** రాజధాని ప్రాంతంలోని ముస్లింలు మొదటి సారిగా హజ్ యాత్రకు తరలివెళ్ళారు. జీవితంలో ఒక్కసారైనా కాశీలోని విశ్వేశ్వరస్వామి సమేత విశ్వేశ్వరుడ్ని దర్శించుకోవాలని హిందువులు ఎలా అనుకుంటారో అలాగే ప్రతి ముస్లిం సౌదీ అరేబియాలోని మక్కామసీదును దర్శించుకోవాలని ఆరాటపడుతుంటారు. ఖురాన్‌లోని నిబంధన ప్రకారం దేవునిపై విశ్వాసం ఉంచాలి, ఐదుపూట్ల నమాజ్ చేయడం రంజాన్ మాసంలో ఉపవాసం ఉండటం, సంపాదించిన దాంట్లో(జకాత్) 2.5% పేదలకు దానధర్మాలు చేయడం, వెళ్లగలిగిన ముస్లిం తప్పనిసరిగా ఒకసారి హజ్‌కు వెళ్లటం ముఖ్యం. అయితే అప్పుచేసి యాత్ర చేయకూడదు. అలాగే ఎవరికి అప్పు ఉండకూడదు. ఎవరితో గొడవలు పడకూడదు, ఇదివరకు గొడవపడి ఉన్నట్లయితే వారిని క్షమించమని అడగాలి.

రాజధాని ప్రాంతం రాయపూడి నుంచి 26 మంది, తుళ్లూరు నుంచి ఇద్దరు (భార్యభర్తలు) వెళ్లారు. మొదటి సారిగా మక్కాకు వెళుతున్న వీరందరు భావోద్వేగాలకు గురయ్యారు. ఖురాన్ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరినీ క్షమాపణలు అడగడం, చేసిన అప్పులు (ఇచ్చినవారికి గుర్తులేకపోయిన) తిరిగి ఇవ్వాలి. వెళ్లిన వారిని మళ్లి చూస్తామో లేదో అని సలామి(పెద్దల అరచేతిలో తలఉంచి మూడుసార్లు కౌగిలించుకోవడం) చేశారు. బంధు మిత్రులతో వాహనాల్లో రాజధాని ప్రాంతం నుంచి గుంటూరు వెళ్లారు. రాజధాని ప్రాంతం నుంచి దరఖాస్తుచేసుకున్న30 మందిని భారతప్రభుత్వం లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ ప్రాంతంనుంచి హజ్ యాత్ర చేపట్టిన మొదటి బృందం వీరే..మరుసటి రోజు హైదరాబాద్ నాంపల్లిలోని హజ్‌హౌస్‌కు చేరుకున్నారు. వివిధ ప్రాంతాలనుంచి హైదరాబాద్ చేరుకున్న హజ్‌యాత్రికులు అంతకు రెండు రెట్లున్న వారి బంధువులతో హజ్‌హౌస్ నిండిపోయింది. ఇదివరకూ ఒక్కటిగా ఉన్న హౌస్ కూడా రాష్ట్ర విభజన జరగడంతో హజ్ హౌస్‌ను ఆంధ్ర-తెలంగాణాలుగా విభజించారు.

వచ్చే ఏడాదికి విజయవాడ, కడపల్లో హజ్‌హౌసుల ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.ఎయిర్ ఇండియా హజ్‌యాత్రకుల కోసం సౌదీ అరేబియాలోని జద్ధఎయిర్ పోర్టుకు నేరుగా విమాన సర్వీసులను నడుపుతోంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ ఎయిర్ పోర్టులో వీరికోసం ప్రత్యేకంగా కేటాయించిన హజ్‌టెరిమినల్‌లో యాత్రికుల విమానం మధ్యాహ్నం 2.20కి బయలు దేరింది. ఈ కార్యక్రమానికి హజ్ కమిటి ఛైర్మన్ మొమిన్ అహ్మద్ హుస్సేన్, 14 మంది కమిటి సభ్యులు, ఇలిఖత్ అలి, ఎమ్మెల్యే అహ్మద్ షరీఫ్, గుంటూరు ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా, వాలంటీర్లు విజయవాడ నుంచి ముఫ్తి ఫారుక్ హాజరయ్యారు.

# సమాచార వ్యవస్థలో నూతన పాలసీ తెస్తాం

- ప్రతి పత్రికకు జియోటాగ్
- కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు

**చెన్నై :** జాతీయ స్థాయిలో సమాచార విధానాన్ని తీసుకురావటానికి తమ ప్రభుత్వం ప్రయత్నింస్తోందని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. నూతనంగా తీసుకువస్తున్న ఈ విధానం మోడీ ప్రభుత్వంలో కీలకం కానుందని ఆయన వెల్లడించారు. భారత దేశంలో మీడియా రంగం నిర్మాణాత్మకంగా పురోగతి సాధిస్తోందని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా కీలక పాత్ర పోషిస్తోందని, ఐతే, తమ ప్రభుత్వం నూతన సమాచార విధానాన్ని రూపొందిస్తోందని ఆయన వివరించారు. వార్త పత్రికల సంఖ్య, అవి ప్రచురిస్తున్న కాపీలు, వచ్చే వాణిజ్య ప్రకటనలు వాస్తవ సమాచారాన్ని తెలుసుకునేందుకు త్వరలోనే జియోట్యాగ్ విధానాన్ని ప్రవేశపెడతామని వెంకయ్యనాయుడు అన్నారు.

దక్షిణాది రాష్ట్రాల పత్రికా సంపాదకుల సదస్సు చెన్నైలోని రెయిన్ ట్రీ హోటల్లో ప్రారంభమైంది. తమిళనాడు సమాచార శాఖ మంత్రి కడమూరు రాజు, కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు జ్యోతిని వెలిగించి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటి, సమాచార రంగంలో విప్లవాత్మకమై మార్పులు వస్తున్నాయన్నారు. తీవ్రవాదం, ఆర్థిక అసమానతలను తొలగించడానికి నిర్లక్షరాస్యత, పేదరికం నిర్మూలనకు పత్రికలు ఆయుధంగా మారాలని హితవు పలికారు. ప్రభుత్వం, ప్రజలకు మధ్య వారధులు పత్రికలేనని "మీరే ఆధునిక నారధులు" అన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావటానికి ప్రజల పాత్ర అత్యంత కీలకమైనదని వారి భాగస్వామ్యం లేకుండా ఏ పథకం కూడా విజయవంతం కాదన్నారు. ప్రజల భాగస్వామ్యం జవాబు దారీని పెంచుతుందన్నారు. అంతర్జాతీయంగా ప్రింట్ పరిశ్రమ తగ్గుతోందని, డిజిటల్ మీడియా పెరుగుతోందని, దానికి కారణం ప్రజాచైతన్యంతో పాటు అక్షరాస్యత పెరగడమేనన్నారు. ఈ మార్కెట్ ఆదాయం ఈ ఏడాది 9 శాతం పెరిగిందన్నారు. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాది 62 బిలియన్‌ల మేరకు పెరిగిందని ఆయన వివరించారు. దేశంలో 1,08,000 వార్తాపత్రికలు ఉన్నట్లు లెక్కలు అందుతున్నామని, అందులో వాస్తవ పత్రికలు ఎన్నో, అవాస్తవ పత్రికలు ఎన్నో ప్రజలే అర్థం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఒక ప్రింటింగ్ ప్రెస్ నుంచి 68 దినపత్రికలు ప్రచురిస్తున్నట్లు లెక్కలు తెలుపుతున్నాయన్నారు. సంపాదకులు, రెసిడెంట్ ఎడిటర్లు, న్యూస్ బ్యూరో చీఫ్‌లు రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పాల్గొంటున్నారు.


విలేకర్లు , అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు

కావలెను

నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలోని రాయపూడి నుంచి వెలువడుతున్న 'రాజధాని వార్తలు' తొలి తెలుగు మల్టీకలర్ వారపత్రికకు విలేకర్లు, అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. వివరములకు సంప్రదించగలరు.

రాజధాని వార్తలు

E- mail : info@rajadhanivartalu.com

www.rajadhanivartalu.com

cell 94406 62699,



లయన్ టి.వి.కె.ఎస్. శాస్త్రిగారి

ఫోన్: 9392144299, 8143344299

హిమబిందు (కేటరర్స్) డైలీ మీల్స్

హిమబిందు లోకల్ కొరియర్ వారి నమస్సుమాంజలి.

ఆరోగ్యమే మహాభాగ్యము

పురజనుల కోరిక మేరకు "హిమబిందు డైలీ మీల్స్" ప్రవేశపెట్టామని తెలపటానికి సంతోషించుచున్నాము.

మీ అభిష్టం మేరకు మీ ఇంటికి / ఆఫీసు వద్దకే సకాలంలో తెచ్చి (మధ్యాహ్నము మాత్రమే)మా సిబ్బంది మీకందించే ప్రణాళికతో మీల్స్ మీ ముందుకు వచ్చింది.

మీ ఆరోగ్యం కోసం సన్‌ఫ్లవర్ రిఫైండ్ ఆయిల్ తో తాజాగా వండటం, గ్యాస్‌ట్రబుల్ రాకుండా పప్పులో ఇంగువ చలువ కోసం మెంతులతో వంట మా ప్రత్యేకత మషాలాలేకుండా వంటలు తయారు చేయబడును.



ముందు రోజు ఆర్డర్ చెప్పగలరు.

అడ్రస్ : లయన్ టి.వి.కె.ఎస్.శాస్త్రి,"హిమబిందు (కేటరర్స్) డైలీ మీల్స్,డోర్.నెం.29-28-46, అభినందన గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎదురుగా,దాసరివారి వీధి, విజయవాడ-2



వినాయకచవితి శుభాకాంక్షలతో



చంద్ర ఫోటో స్టూడియో

ఫోటోస్ & వీడియో

జి.బుజ్జి

అవుట్‌డోర్ షూటింగ్ మా ప్రత్యేకత

H.D.కెమెరాతో వీడియో తీయబడును

కాలేజిరోడ్డు, తుళ్ళూరు, గుంటూరు జిల్లాఫోన్ : 9848594409



గురు:దేవోనమ:



డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ (మాజీ రాష్ట్రపతి)

ఆదర్శ గురువర్యులు



గంజి జయరావు(లేటు), మార్తా గారు

చదువు నేర్పిన ఉపాధ్యాయులకు

టీచర్స్‌డే శుభాకాంక్షలు

పఠాన్ హెచ్.ఖాన్

ఎడిటర్

రాజధాని వార్తలు మరియు సిబ్బంది



5.09.2016

గురు:దేవోనమ:



డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ (మాజీ రాష్ట్రపతి)

ఆదర్శ గురువర్యులు



కీ॥శే॥ శ్రీ గంజి జయరావుగారు

MA, B.Ed, Former H.M- Up school (Rayapudi)

"వృత్తికి గౌరవాన్ని ఇచ్చిన మీరు

ప్రవృత్తికే ప్రతిష్ఠను తెచ్చిన మీరు

మా ఉన్నతికి కారణమైనది మీరు

మీకు మా నివాళి -సదాస్మరామి

గురుపూజోత్సవ శుభసమయమున మిమ్ములను స్మరిస్తూ

మీ మార్గాన్ని ఆచరిస్తూ మా వృత్తికి పునరంకిత

మయ్యేలా మమ్ములను దీవించమని మిమ్ము ప్రార్థిస్తూ....

జి.జె.ఆర్.గాస్పెల్‌ట్రస్టు,ఎడ్యుకేషనల్ అకాడమీ ,

విద్యార్థులు , ఉపాధ్యాయ బృందం

రాయపూడి గ్రామం,తుళ్ళూరు మండలం,గుంటూరు జిల్లా.


Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.